PCW తెలుగు దినపత్రిక
PCW News Broadcasting PVT Ltd
Published from Hyderabad, circulated to:Hyderabad, Nalgonda, Khammam, Rangareddy, Sangareddy, Warangal, Mbnr, Kurnool, Kadapa, Amaravathi,Krishna
హైదరాబాద్ సంపుటి : 02 సంచిక - 353 ఎడిటర్: నయీంపాషా పేజీలు - 08 రూ - 03/- మంగళవారం 16 డిసెంబర్ 2025

### సైబర్ క్రైమ్ ఆన్లైన్ యాప్‌పై పూర్తి అవగాహన ఉండాలి



3లో

### బిజెపి నుంచి కూతురు సర్పంచ్




2లో

# జోర్డాన్ చేరుకున్న ప్రధాని మోడీ

**- ఘనంగా స్వాగతించిన భారత సంతతి ప్రజలు**



**అమ్మాన్,డిసెంబర్ 15 (పిసిడబ్ల్యూ న్యూస్) :** భారతీయ సంతతి భారత్–జోర్డాన్ సంబంధాలకు గణనీయమైన కృషి చేస్తున్నారని భారత ప్రధాని నరేంద్ర మోదీ చెప్పారు. ప్రధాని మోదీకి జోర్డాన్ రాజధాని అమ్మాన్‌లో భారతీయ సంతతి నుంచి అపూర్వ స్వాగతం లభించింది. మూడు దేశాల పర్యటనలో భాగంగా సోమవారం మొదటి జోర్డాన్‌కు చేరుకున్న ప్రధాని మోదీని హోటల్ వద్ద జోర్డాన్ లోని భారత సంతతికి చెందిన వారు భారత జాతీయ జెండాను చేతబట్టి ప్రధాని మోదీకి నమస్కరించి స్వాగతం చెప్పారు. ఈ సందర్భంగా ప్రధాని వారిని ప్రేమతో పలుకరించారు. యోగ క్షేమాలు అడిగి మిగతా2లో...




# బిజెపి వర్కింగ్ ప్రెసిడెంట్‌గా నితిన్ నబిన్


**పార్టీ కార్యాలయంలో బాధ్యత స్వీకరణ**

**న్యూఢిల్లీ,డిసెంబర్ 15 (పిసిడబ్ల్యూ న్యూస్) :** బీజేపీ నేషనల్ వర్కింగ్ ప్రెసిడెంట్‌గా నియమితులైన బీహార్ మంత్రి నితిన్ నబిన్ బాధ్యతలు స్వీకరించారు. సోమవారం ఢిల్లీలోని పార్టీ ప్రధాన కార్యాలయంలో కేంద్ర హోంమంత్రి అమిత్ షా, బీజేపీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా, ఇతర పార్టీ మిగతా2లో...

# ముగిసిన మూడోదశ పోలింగ్ ప్రచారం

**17న పోలింగ్... మూడ్రోజులపాటు మద్యం బంద్**

**ఉదయం 7 నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు పోలింగ్**




**హైదరాబాద్,డిసెంబర్ 15 (పిసిడబ్ల్యూ న్యూస్) :** రాష్ట్రంలో తుది విడత పంచాయతీ ఎన్నికల ప్రచారం ముగిసింది.సోమవారం సాయంత్రంతో ప్రచారం ముగియగా, బుధవారం ఎన్నికలు జరుగనున్నాయి. డిసెంబర్ 11న తొలి విడత, 14న రెండో విడత పంచాయతీ ఎన్నికలు జరిగాయి. తుది విడత ఎన్నికలు డిసెంబర్ 17న జరగనున్నాయి. దీంతో అభ్యర్థుల ఎన్నికల ప్రచారం సోమవారం ముగిసింది. ఇన్ని రోజులు గ్రామాల్లో హోరెత్తించిన మైకులు మూగబోయ్యాయి. డిసెంబర్ 17న 182 మండలాలు 4157 గ్రామ పంచాయతీలు,28, 406 వార్డుల్లో పోలింగ్ జరగనుంది. తుది విడతలో 394 గ్రామ పంచాయతీలు ఏకగ్రీవమయ్యాయి. తుది విడత గ్రామ పంచాయతీ ఎన్నికల్లో 53 లక్షల 6వేల 401 మంది ఓటర్లు తమ ఓటు హక్కు వినియోగించుకో నున్నారు. ఇందులో 26 లక్షల 1861 పురుష ఓటర్లు, 27 లక్షల 4 వేల 394 మంది మహిళా ఓటర్లు ఉన్నారు. అలానే146 మంది ఇతర ఓటర్లు ఉన్నారు. తుది విడత పంచాయతీ ఎన్నికల కోసం 36 వేల 483 పోలింగ్ కేంద్రాలను రాష్ట్ర ఎన్నికల సంఘం ఏర్పాటు చేసింది. ఎన్నికలు జరుగనున్న గ్రామాల్లో సోమవారం సాయంత్రం 6 గంటల నుంచి బుధవారం సాయంత్రం 6 గంటల వరకు మద్యం దుకాణాలు మూతపడనున్నాయి. బుధవారం ఉదయం 7 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు తుది విడత మిగతా2లో...



# ఢిల్లీ పర్యటనలో బిజీబిజీగా మంత్రి నారా లోకేష్

**పలువురు కేంద్ర మంత్రులను కలిసిన మంత్రి**

**అశ్వినీ వైష్ణవ్‌తో భేటీలో ఎఐ సెంటర్ ఏర్పాటుపై చర్చ**

**న్యూఢిల్లీ,డిసెంబర్ 15 (పిసిడబ్ల్యూ న్యూస్) :** ఢిల్లీ పర్యటనలో మంత్రి నారా లోకేష్ బిజీబిజీగా ఉన్నారు. పలువురు కేంద్రమంత్రులను కలుస్తూ రాష్ట్రానికి సంబంధించిన పలు అంశాలపై చర్చిస్తున్నారు. అలాగే కేంద్రమంత్రి అశ్వినీ వైష్ణవ్‌తో మంత్రి లోకేష్ సమావేశమయ్యారు. వివిధ ప్రాజెక్టులపై చర్చించారు. ఏపీలో నైపుణ్య గణనకు సహకారం అందించాలని కేంద్రమంత్రిని కోరారు. రాష్ట్రంలో నైపుణ్య గణన కోసం అత్యాధునిక ఏఐ టెక్నాలజీతో మిగతా2లో...

# ఓట్ చోరీ వ్యవహారం కాంగ్రెస్‌దే



2లో

# గాయకుడు బాలు అందరివాడు

**● మన తెలుగవాడు కావడం గర్వకారణం ● స్వరసరస్వతిని స్మరించుకోవడం అదృష్టం ● బాలు విగ్రహావిష్కరణలో వెంకయ్యనాయుడు**



**హైదరాబాద్,డిసెంబర్ 15 (పిసిడబ్ల్యూ న్యూస్) :** ప్రముఖ నేపథ్య గాయకుడు ఎస్పీ బాలసుబ్రహ్మణ్యం కాంస్య విగ్రహాన్ని ఆవిష్కరించడం ఎంతో ఆనందదాయకమని, బాలును అభిమానింగా గౌరవించుకోవడం తెలుగువారిగా మనకంతా గర్వకారణమని మాజీ ఉప రాష్ట్రపతి వెంకయ్య నాయుడు అన్నారు. రవీంద్ర భారతి ప్రాంగణంలో ప్రముఖ నేపథ్య గాయకుడు ఎస్పీ బాలసుబ్రహ్మణ్యం కాంస్య విగ్రహాన్ని సోమవారం ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఉప రాష్ట్రపతి వెంకయ్య నాయుడు, హర్యానా మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయ, మంత్రి శ్రీధర్ బాబు, వివిధ రంగాలకు మిగతా2లో...



# ఉపాధిహామీని దెబ్బతీసే కుట్ర


**- పేదలను, రాష్ట్రాలను వంచిస్తున్న కేంద్రం**

**- కొత్త చట్టాన్ని వెంటనే ఉపసంహరించాలి: సీతక్క**

**హైదరాబాద్,డిసెంబర్ 15 (పిసిడబ్ల్యూ న్యూస్) :** మహాత్మా గాంధీ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని నిర్వీర్యం చేసేందుకు కేంద్ర ప్రభుత్వం కుట్ర చేస్తోందని తెలంగాణ పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి సీతక్క మిగతా2లో...

# జీహెచ్‌ఎంసీలో డివిజన్ల పెంపుపై సవాలు

**● హైకోర్టులో రాంనగర్ వాసి పిటిషన్ ● నేడు విచారణ జరపనున్న హైకోర్టు**



**హైదరాబాద్,డిసెంబర్ 15 (పిసిడబ్ల్యూ న్యూస్) :** జీహెచ్‌ఎంసీలో డివిజన్ల పెంపును సవాలు చేస్తూ హైకోర్టులో పిటిషన్ దాఖలైంది. హైదరాబాద్‌లోని రాంనగర్‌కు చెందిన వినయ్ కుమార్ అనే వ్యక్తి ఈ పిటిషన్‌ను దాఖలు చేశారు. దీన్ని అత్యవసరంగా విచారించాలని న్యాయస్థానాన్ని విజ్ఞప్తి చేశారు. డివిజన్ల పునర్విభజనలో అభ్యంతరాలను ప్రభుత్వం పరిగణనలోకి తీసుకోలేదని వినయ్‌కుమార్ తన పిటిషన్‌లో పేర్కొన్నారు. రాంనగర్ డివిజన్‌పై తన అభ్యంతరాలను పరిగణనలోకి తీసుకునేలా ఆదేశాలు జారీ చేయాలని కోరారు. ఈ పిటిషన్‌పై విచారణను జస్టిస్ విజయ్‌సేన్ రెడ్డి ధర్మాసనం మంగలశారం వాయిదా వేసింది. ఇదిలా ఉంటే.. జీహెచ్‌ఎంసీ

మిగతా2లో...



# కొత్త సర్పంచ్‌లను ఇబ్బంది పెడితే సహించం

**వారికి అండగా జిల్లాల్లో ప్రత్యేక న్యాయ విభాగం ఏర్పాటు**


**నూతన సర్పంచుల సన్మాన కార్యక్రమంలో కెటిఆర్**

**రాజన్నసిరిసిల్ల,డిసెంబర్ 15 (పిసిడబ్ల్యూ న్యూస్) :** రాష్ట్రంలో కొత్తగా ఎన్నికైన సర్పంచులను ఇబ్బంది పెట్టాలని చూస్తే సహించేది లేదని, వారి రక్షణ కోసం ప్రతి జిల్లాలో బీఆర్ఎస్ పార్టీ తరఫున ప్రత్యేక న్యాయ విభాగాన్ని ఏర్పాటు చేస్తున్నామని పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ప్రకటించారు. సిరిసిల్లలోని తెలంగాణ భవన్‌లో రాజన్న సిరిసిల్ల జిల్లా నుంచి గెలుపొందిన నూతన సర్పంచుల సన్మాన కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా గెలిచిన అభ్యర్థులను అభినందిస్తూ, వారికి భవిష్యత్ కార్యాచరణపై దిశానిర్దేశం చేశారు. సర్పంచ్ ఎన్నికల్లో గెలిచిన బీఆర్ఎస్ మద్దతుదారులు

మిగతా2లో...

# ఉత్తరాదిలో పెరిగిన చలి

**- ఢిల్లీలో పొగమంచుతో విమానాల ఆలస్యం**



**న్యూఢిల్లీ,డిసెంబర్ 15 (పిసిడబ్ల్యూ న్యూస్) :** ఉత్తర భారతదేశాన్ని చలి గడ గడలాడిస్తుంది. రాజధాని ఢిల్లీని పొగమంచు కప్పేసింది. దీంతో విమానాల రాకపోకలకు తీవ్ర అంతరాయం కలుగుతోంది. ఢిల్లీ సహా పంజాబ్, పశ్చిమ బెంగాల్, జార్ఖండ్, ఉత్తర్ ప్రదేశ్ సహా పలు రాష్ట్రాల్లో ఉష్ణోగ్రతలు అనూహ్యంగా పడిపోవడంతో విపరీతమైన పొంగ మంచు కమ్ముకోవడంతో చలి తీవ్రత పెరిగిపోయింది. ఉదయం పూట హైవే పై దట్టంగా పొగమంచు కమ్ముకోవడంతో ఎదురెదురుగా వస్తున్న వాహనాలు ప్రమాదాలకు గురవుతున్నాయని. దీంతో వాహనదారులు ఎంతో ఇబ్బందిపడుతున్నారు. ఢిల్లీ–ఎన్సీఆర్ ప్రాంతంలో పొగమంచి విపరీతంగా కమ్మేసింది. దీంతో విమాన, రైలు రాకపోకలపై ప్రభావం పడింది. ఈ నేపథ్యంలోనే ఢిల్లీ ఎయిర్‌పోర్ట్ ఒకేసారి 100కు మిగతా2లో...

# ముగిసిన మూడోదశ పోలింగ్ ప్రచారం

(మొదటి పేజీ తరువాయి)

గ్రామ పంచాయతీ పోలింగ్ జరగనుంది. 2గంటల నుంచి కౌంటింగ్ జరిగిప ఫలితాలు ప్రకటిస్తారు. ఇక రెండో విడత పంచాయతీ ఎన్నికల ఫలితాల్లో కాంగ్రెస్ దుమ్మురేపింది. మొత్తం 4,333 స్థానాల్లో సగాని కంటే ఎక్కువ గెలిచి ఆధిక్యాన్ని చాటారు. సిద్ధిపేట, కుమురం భీం, జనగామ, నిర్మల్ జిల్లాల మినహా మిగిలిన జిల్లాల్లో కాంగ్రెస్ బలపరిచిన వారే మెజారిటీ స్థానాలను కైవసం చేసుకున్నారు. తొలి విడత మాదిరిగానే రెండో విడతలోనూ ప్రతిపక్ష బీఆర్ఎస్ గట్టి పోటీ ఇచ్చి రెండో స్థానంలో నిలిచింది. బీజేపీ మద్దతుదారులకు నిర్మల్ జిల్లాలో మెజారిటీ స్థానాలు వచ్చాయి. మూడో విడతలో మొత్తం 394 గ్రామ పంచాయతీలు ఏకగ్రీవమయ్యాయి. పోలింగ్‌ను దృష్టిలో ఉంచుకుని, పోలింగ్ ప్రశాంతంగా జరిగేందుకు పటిష్ట భద్రత ఏర్పాట్లు చేస్తున్నారు. అయితే..

ఇప్పటి వరకు జరిగిన రెండు విడతల్లో అధికార కాంగ్రెస్ పార్టీ హవా కొనసాగుతోంది. రెండో స్థానంలో బీఆర్ఎస్ అభ్యర్థులు విజయాలు సాధిస్తుండగా.. మూడో స్థానంలో బీజేపీ అభ్యర్థులు గెలుపొందుతున్నారు. అంతేకాకుండా.. కొన్ని కొన్ని చోట్ల ఓట్లు సమంగా రావడంతో అభ్యర్థులు చివరకు టాస్ తో విజయం సాధిస్తున్నారు.

# జీహెచ్ఎంసీలో డివిజన్ల పెంపుపై సవాలు

(మొదటి పేజీ తరువాయి)

డివిజన్ల విభజన అశాస్త్రీయంగా జరిగిందని ఆరోపిస్తూ కమిషనర్‌కు బీఆర్ఎస్ వినతి పత్రం అందజేశారు. వార్డుల విభజనను పునఃపరిశీలించాలని కోరారు. జీహెచ్ఎంసీలో డివిజన్ల పునర్విభజనకు ఆదేశాలిస్తూ ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. దీంతో నగరాన్ని 300 డివిజన్లుగా విభజించారు. ఆయా డివిజన్లకు హద్దులను ప్రకటిస్తూ కొన్నిరోజుల క్రితం ప్రభుత్వం గెజిట్ ప్రచురించింది. గతంలోని డివిజన్లతో పోలిస్తే పాత జీహెచ్ఎంసీలోని డివిజన్ల సంఖ్య దాదాపు రెట్టింపయ్యింది. దీంతో జీహెచ్ఎంసీలో పునర్విభజన పక్రియపై అభ్యంతరాలు పోటెత్తుతున్నాయి. అధికార పార్టీ నేతల నుంచి విపక్షాలు, కాలనీ సంఘాలు, స్థానికులు ఇలా అన్ని వర్గాలు తీవ్రంగా సర్కారును తీరును ఎండగడుతున్నాయి. వార్డులోని ఓటర్ల సంఖ్య, భౌగోళిక స్వరూపం, సరిహద్దులను సమన్వయం చేసుకుని చేపట్టాల్సిన వార్డుల విభజనలో శాస్త్రీయత ఏ మాత్రం పాటించలేదంటూ భగ్గుమంటున్నాయి. 300 వార్డులను విభజించిన అధికారులు గందరగోళ పరిస్థితుల్లోకి తీసుకువచ్చారని, ఇంత హడావుడిగా విలీనం, వికేంద్రీకరణ పక్రియను చేపట్టాల్సిన అవసరం ఏం వచ్చిందంటూ మండిపడుతున్నారు. ఈ నేపథ్యంలోనే డీలిమిటేషన్ పై అభ్యంతరాలు, సలహాల స్వీకరణ వారం వ్యవధి గడువు తుది దశకు చేరింది. బీఆర్ఎస్, ఎంఐఎం ఎమ్మెల్యేలు, బీజేపీ కార్పొరేటర్లు పెద్ద ఎత్తున పునర్విభజన జరుగుతున్న తీరుపై విమర్శించారు. రెండు రోజుల్లో అభ్యంతరాల గడువు ముగియనున్నది. ఇప్పటి వరకు 1328 మంది అభ్యంతరాలను వ్యక్తం చేశారు. ప్రధానంగా అభ్యంతరాలను 25 వేల ఓటర్లకు మించకుండా వార్డులను ఏర్పాటు చేయాలని, ప్రస్తుతం ఉన్న వార్డుల పేర్లను మార్చాలని అభ్యంతరాలను వ్యక్తం చేస్తుండడం గమనార్హం. జీహెచ్ఎంసీలోకి 27 పట్టణ స్థానిక సంస్థల విలీనం, వార్డుల డీలిమిటేషన్ పై ఈ నెల 16న జరగనున్న కౌన్సిల్‌లో బలంగా గళం విన్పించేందుకు బీఆర్ఎస్, బీజేపీ కార్పొరేటర్లు సిద్ధమయ్యారు.. వార్డుల పునర్విభజనపై జీహెచ్ఎంసీ అభ్యంతరాలు, సలహాలు స్వీకరిస్తుండగా, ఇప్పటికే పలువురు మేయర్‌ను కలిసి పునర్విభజన అశాస్త్రీయంగా, ఒక వర్గానికి రాజకీయ ప్రయోజనాన్ని చేకూర్చేలా జరుగుతున్నదని ఆరోపించారు. ఈ క్రమంలోనే కౌన్సిల్ సమావేశంలో కూడా పునర్విభజనపై నిరసనలు చేపట్టేందుకు సిద్ధమైన వేళ మంగళవారం జరిగే కౌన్సిల్ సమావేశం సర్వత్రా ఆసక్తి నెలకొంది.

# ఉపాధిహామీని దెబ్బతీసే కుట్ర

(మొదటి పేజీ తరువాయి)

ఆరోపించారు. పథకం పేరునే కాకుండా దాని ఆత్మను, అమలు విధానాన్ని మార్చేలా కేంద్రం వ్యవహరిస్తోందని విమర్శించారు. కేంద్రం తన నిర్ణయాన్ని వెంటనే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. గ్రామీణ పేదలకు ఉపాధి భరోసా కల్పించాలన్న మహాత్మాగాంధీ ఆలోచనలకు విరుద్ధంగా కేంద్రం తీసుకుంటున్న నిర్ణయాలను ఆమె తప్పుబట్టారు. కేంద్ర విధానం పేదలను, రాష్ట్రాలను శిక్షించే విధంగా ఉందని ఆక్షేపించారు. మహాత్మాగాంధీ గ్రామీణ ఉపాధి హామీ పథకం పేరును ' వికసిత్ భారత్– గ్యారంటీ ఫర్ రోజ్‌గార్ అండ్ అజీవిక మిషన్' గా మార్చేందుకు కేంద్ర ప్రభుత్వం లోక్‌సభలో ప్రవేశపెట్టిన బిల్లును ఆమె తప్పుబట్టారు. గతంలో వంద శాతం నిధులు వెచ్చించి.. పథకాన్ని అమలు చేసిన కేంద్రం ఇప్పుడు తన వాటాను 60 శాతానికి తగ్గించి, మిగిలిన 40 శాతం భారాన్ని రాష్ట్రాలపై మోపడం అన్యాయమని మంత్రి సీతక్క అన్నారు. ఇది రాష్ట్రాల ఆర్థిక స్థితిపై తీవ్ర ప్రభావం చూపే నిర్ణయమని, కేంద్రం తన బాధ్యతల నుంచి తప్పించుకునే ప్రయత్నమేనని విమర్శించారు. పథకం పేరు నుంచి మహాత్మా గాంధీ పేరును తొలగించడం ద్వారా గాంధీజీ ఆలోచనలు, విలువల పట్ల కేంద్ర ప్రభుత్వానికి ఉన్న వ్యతిరేక వైఖరి స్పష్టంగా కనిపిస్తోందని సీతక్క ఆరోపించారు.

# గాయకుడు బాలు అందరివాడు

(మొదటి పేజీ తరువాయి)

చెందిన ప్రముఖులతోపాటు ఎస్పీ బాలసుబ్రహ్మణ్యం కుటుంబ సభ్యులు హాజరయ్యారు. అనంతరం రవీంద్ర భారతిలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మాజీ ఉప రాష్ట్రపతి వెంకయ్యనాయుడు మాట్లా డుతూ.. భావితరాల కోసమే రవీంద్రభారతి లో బాల సుబ్రహ్మణ్యం విగ్రహం ఏర్పాటు చేశారని పేర్కొన్నారు. స్వర సార్వభౌమత్వానికి బాల సుబ్రహ్మణ్యం నిలువెత్తు నిదర్శనమని అభివర్ణించారు. ఎస్పీ బాలసుబ్రహ్మణ్యం ఎందరికో ఆదర్శంగా నిలిచారన్నారు. నెల్లూరులోని తన ఇంటిని వేద పాఠశాలకు బాలు ఇచ్చేశారని గుర్తు చేశారు. బాలు మన మధ్య లేకున్నా.. పాట రూపంలో మనతోనే ఉన్నారని చెప్పారు. ప్రతిఒక్కరి మనస్సులో బాలసుబ్రహ్మణ్యం చిరస్థాయిగా నిలిచిపోతారని తెలిపారు. తన తండ్రి, ప్రముఖ గాయకుడు బాల సుబ్రహ్మణ్యం రాజకీయాలకు అతీతంగా ఉండేవారని ఎస్పీ చరణ్ (ఃూఖ అరజీసజీని) గుర్తుచేసుకున్నారు. ఆయనకు అందరూ ఒకటే అని పేర్కొన్నారు. రవీంద్ర భారతి ఆవరణలో ఎస్పీ బాలు విగ్రహావిష్కరణ కార్యక్రమంలో చరణ్ మాట్లాడారు. తెలంగాణ ప్రభుత్వం, తెలుగు ప్రజలు, బాలు విగ్రహం ఏర్పాటుకు నాలుగేళ్లుగా కృషి చేసిన బృందానికి కృతజ్ఞతలు తెలిపారు. తన తండ్రి అందరితో ఎంత స్నేహపూర్వకంగా ఉండేవారన్న దానికి ఈ కార్యక్రమం ఓ నిదర్శనమన్నారు.మరోవైపు.. హైదరాబాద్‌లోని రవీంద్ర భారతిలో ఎస్పీ బాలసుబ్రహ్మణ్యం కాంస్య విగ్రహం ఏర్పాటు చేయడాన్ని తెలంగాణ వాదులు, తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవితతో పాటు ఉద్యమకారుడు పృథ్వీరాజ్ తీవ్రంగా వ్యతిరేకించారు. విగ్రహ ఆవిష్కరణ సమయంలో నిరసన తెలిపేందుకు సిద్ధమైన తెలంగాణ వాదులను పోలీసులు హౌస్ అరెస్టు చేశారు. రవీంద్ర భారతితో పాటు ఆ పరిసర ప్రాంతాల్లో భారీగా పోలీసులను మోహరించారు.

# ఉత్తరాదిలో పెరిగిన చలి

(మొదటి పేజీ తరువాయి)

పైగా విమానాలను రద్దు చేసినట్లు తెలుస్తుంది. అంతేకాదు 300 విమానాలు ఆలస్యంగా నడుస్తున్నట్లు సమాచారం. మరోవైపు పొగమంచు కారణంగా సుమారు వంద రైళ్లు ఆలస్యంగా నడుస్తున్నట్లు వార్తలు వస్తున్నాయి. ఢిల్లీలో పొగమంచు పరిస్థితి నేపథ్యంలో ఢిల్లీ ఎయిర్ పోర్ట్ ప్రయాణికులకు కీలక సూచన జారీ చేసింది. ప్రయాణికులు ఎప్పటికప్పుడు తమ విమానాల స్టేటస్ చెక్ చేసుకోవాలని తెలిపింది. ఎయిర్‌లైన్ సిబ్బంది వాతావరణ పరిస్థితులను నిరంతరం పర్యవేక్షిస్తున్నాయని, ఢిల్లీ విమానాశ్రయ అధికారులతో సమన్వయంతో పనిచేస్తున్నాయని తెలిపింది. భద్రతా ప్రోటోకాల్ కు అనుగుణంగా పనిచేస్తున్నాయని ఎయిర్‌లైన్స్ పేర్కొంది. మరోవైపు ఇండిగో, ఎయిర్ ఇండియా వాతావరణ పరిస్థితిలు దృష్ట్యా పలు విమానాలు రద్దు కాగా, మరికొన్ని విమానాలు ఆలస్యంగా నడుస్తున్నాయని తెలిపింది. విమానాల స్టేటస్ గురించి తెలుసుకోవాలంటే వెబ్ సైట్స్ కి వెళ్లి చెక్ చేసుకోవాల్సిందిగా సూచించింది.

# కొత్త సర్పంచ్‌లను ఇబ్బంది పెడితే సహించం

(మొదటి పేజీ తరువాయి)

కాంగ్రెస్ పార్టీ బెదిరింపులకు భయపడవద్దని కేటీఆర్ భరోసా ఇచ్చారు. 'మిమ్మల్ని సస్పెండ్ చేస్తాం, ఇబ్బంది పెడతాం అని ఎవరైనా అధికారులు గానీ, పాలకపక్ష నేతలు గానీ బెదిరిస్తే ఒక్క క్షణం కూడా ఆలోచించకండి. వెంటనే పార్టీని సంప్రదించండి. మీ కోసం ప్రతి జిల్లాలో లీగల్ సెల్ ఏర్పాటు చేస్తున్నాం. అరగంటలో పార్టీ యంత్రాంగం మీకు అండగా నిలుస్తుంది, కోర్టు ద్వారా మన హక్కుల కోసం కొట్లాడుదాం' అని కేటీఆర్ స్పష్టం చేశారు. రాజ్యాంగ బద్ధంగా గ్రామాలకు రావాల్సిన కమిషన్ నిధులను ఎవరూ ఆపలేరని, ఆ నిధులు సాధించుకునే బాధ్యత తాము తీసుకుంటామని హామీ ఇచ్చారు. కేవలం రెండేళ్ల పాలనలోనే కాంగ్రెస్ ప్రభుత్వంపై ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత వచ్చిందని కేటీఆర్ విమర్శించారు. రైతుబంధు, రుణమాఫీ, పెన్షన్లు, మహిళలకు తులం బంగారం వంటి హామీలను అమలు చేయడంలో ప్రభుత్వం విఫలమైందని మండిపడ్డారు. రాష్ట్రవ్యాప్తంగా జరిగిన సర్పంచ్ ఎన్నికల్లో 40 నుండి 70 శాతం స్థానాల్లో బీఆర్ఎస్ మద్దతుదారులు గెలవడమే ఇందుకు నిదర్శనమని అన్నారు. సూర్యాపేట జిల్లాలో మల్లయ్య యాదవ్ హత్య, తిప్పర్తిలో కిడ్నాప్ వంటి ఘటనలను ప్రస్తావిస్తూ.. కాంగ్రెస్ పాలనలో ప్రజాస్వామ్యం ఖూనీ అవుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రి పంచాయతీ ఎన్నికల్లో ప్రచారం చేసిన ప్రజల వ్యతిరేకత నుంచి కాంగ్రెస్‌ని కాపాడలేకపోయారని కేటీఆర్ అన్నారు. మంత్రులు ఎమ్మెల్యేలు కాంగ్రెస్ పార్టీ నాయకుల అరాచకాలకు బెదరకుండా భయపడకుండా ప్రజలు మా పార్టీ నేతలు నిలబడ్డారని.. అందుకే అత్యధిక స్థానాల్లో ప్రతిపక్షంలో ఉన్న మా పార్టీని గెలిపించారని అన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ పట్ల నెలకొన్న తీవ్రమైన అసంతృప్తికి వ్యతిరేకతకు పంచాయతీరాజ్ ఎన్నికల ఫలితాలు నిదర్శనం అన్నారు.సర్పంచులు కేవలం పదవులను అలంకారప్రాయంగా కాకుండా, గ్రామ అభివృద్ధికి సాధనంగా వాడుకోవాలని కేటీఆర్ సూచించారు. సూర్యాపేట జిల్లాలోని 'ఏపూర్' గ్రామాన్ని ఉదాహరణగా తీసుకుంటూ.. అక్కడ చెక్ డ్యాంలు, వైకుంఠధామం, పల్లె ప్రకృతి వనం వంటి నిర్మాణాలతో ఆ గ్రామం దేశంలోనే ఉత్తమ పంచాయతీగా అవార్డు పొందిందని గుర్తుచేశారు. ఐదేళ్ల తర్వాత ప్రజలు మనల్ని గుర్తుపెట్టుకోవాలంటే, మనం చేసిన పనే మనకు శ్రీరామరక్ష అని హితవు పలికారు. పల్లె ప్రగతి ద్వారా ప్రతి ఊరిలో నర్సరీ, డంప్ యార్డ్, ట్రాక్టర్, వైకుంఠధామం వంటివి ఏర్పాటు చేసి గ్రామాల రూపురేఖలు మార్చామని తెలిపారు. స్థానిక సంస్థల ఎన్నికల పక్రియ పూర్తయిన వెంటనే, గెలిచిన సర్పంచులు, ఎంపీటీసీలు, జెడ్పీటీసీలకు పంచాయతీ రాజ్ చట్టం, విధులు, హక్కులపై అవగాహన కల్పించేందుకు నిపుణులతో ప్రత్యేక వర్క్‌షాప్ నిర్వహిస్తామని కేటీఆర్ వెల్లడించారు. మిగిలిన విడత ఎన్నికల్లోనూ పార్టీ శ్రేణులు కష్టపడి గులాబీ జెండా ఎగురవేయాలని కేటీఆర్ పిలుపునిచ్చారు. దేశ జనాభాలో కేవలం 3 శాతం ఉన్న తెలంగాణ, కేంద్రం ప్రకటించిన ఉత్తమ పంచాయతీ అవార్డుల్లో 30 శాతం కైవసం చేసుకుందని, ఇది కేసీఆర్ పాలన దక్షతకు నిదర్శనమని కేటీఆర్ పేర్కొన్నారు. ఈ రికార్డును దేశంలో ఏ రాష్ట్రం కూడా సాధించలేదని అన్నారు. ప్రతి గ్రామంలో కనీస మౌలిక వసతులను ఏర్పాటు చేశామని ప్రతి గ్రామానికి పరిశుద్ధ నిర్వహణ నుంచి మొదలుకొని పచ్చదనం వరకు తాగునీటి సరఫరా వరకు అన్ని రంగాల్లో అద్భుతమైన అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టామన్నారు. అందుకే తెలంగాణ పంచాయతీ రాజ్ వ్యవస్థకు కేంద్రం నుంచి అనేక అంశాల్లో ఉత్తమ గ్రామ పంచాయతీలు ఉత్తమ జిల్లా పరిషత్తులు అవార్డులను దక్కించుకున్నాయని అన్నారు.

# జోర్డాన్ చేరుకున్న ప్రధాని మోడీ

(మొదటి పేజీ తరువాయి)

తెలుసుకున్నారు. ప్రధాని నరేంద్ర మోదీ ఇవాళ డిసెంబర్ 15 నుంచి 18 వరకు జోర్డాన్, ఇథియోపియా, ఒమన్ మూడు దేశాల్లో పర్యటిస్తారు. ఈ పర్యటన ద్వారా ఆయా దేశాలతో పురాతన సంస్కృతిక సంబంధాలతో పాటు ఆధునిక ద్వైపాక్షిక భాగస్వామ్యాలను మరింత బలోపేతం చేయాలన్నది ప్రధాని పర్యటన ప్రధాన లక్ష్యం. ప్రధాని మోదీ.. జోర్డాన్ సందర్శన భారత్–జోర్డాన్ దౌత్య సంబంధాల 75వ వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని జరుగుతోంది. ఈ పర్యటనలో ప్రధాని మోదీ.. జోర్డాన్ రాజు అబ్దుల్లా ఎఎ ఇబ్న్ అల్ హుస్సేన్, ఆ దేశ ప్రధాని జాఫర్ హసన్‌లతో భేటీ కానున్నారు. జోర్డాన్ పర్యటన ప్రధాని మోదీ ఇథియోపియా, ఒమన్ దేశాల్లో పర్యటిస్తారు.

# బిజెపి వర్కింగ్ ప్రెసిడెంట్‌గా నితిన్ నబిన్

(మొదటి పేజీ తరువాయి)

నాయకుల సమక్షంలో ఆయన బాధ్యతలు చేపట్టారు. బీజేపీ ప్రధాన కార్యాలయానికి చేరుకున్న తర్వాత నితిన్ నబిన్‌కు ఘన స్వాగతం లభించింది. అమిత్ షా, నడ్డా, పీయూష్ గోయల్, ధర్మేంద్ర ప్రధాన్, రవిశంకర్ ప్రసాద్, ఢిల్లీ సీఎం రేఖ గుప్తా సహా వివిధ నాయకులు ఆయనకు ఘనంగా స్వాగతం చెప్పారు. అనంతరం ఆయన బాధ్యతలు స్వీకరించారు. బాధ్యతలు స్వీకరించిన తర్వాత పార్టీ నాయకులు, కార్యకర్తలను ఉద్దేశించి నబిన్ మాట్లాడుతూ.. నాలాంటి చిన్న కార్యకర్తకు పార్టీ చాలా పెద్ద బాధ్యత అప్పగించిందన్నారు. కార్యకర్తల నిబద్ధత, కృషిని పార్టీ గుర్తిస్తుందనడానికి ఇదే నిదర్శమని చెప్పారు. దివంగత నవీన్ కిశోర్ ప్రసాద్ సిన్హా కొడుకే నితిన్ నబీన్. కాయస్త కమ్యూనిటీకి చెందిన ఆయన.. ఇప్పటివరకూ ఐదుసార్లు ఎమ్మెల్యేగా ఎన్నికయ్యారు. 2006లో ఆయన తండ్రి నవీన్ కిశోర్ మరణంతో పాట్నా వెస్ట్ అసెంబ్లీ సీటుకు ఉప ఎన్నిక నిర్వహించారు. ఈ ఎన్నికకు బీజేపీ అధిష్టానం నితిన్‌ను నిలబెట్టింది. అప్పటి నుంచి గత రెండు దశాబ్దాల్లో ఆయన ఎమ్మెల్యేగా ఎన్నికయ్యారు. ఇటీవల ముగిసిన బిహార్ అసెంబ్లీ ఎన్నికల్లోనూ ఎమ్మెల్యేగా ఎన్నికయ్యారు. ప్రస్తుతం బంకీపూర్ నియోజకవర్గానికి ఆయన ప్రాతినిధ్యం వహిస్తోన్న నబిన్ బీహార్ ప్రజా పనుల శాఖ మంత్రిగా పనిచేస్తున్నారు. ఈ క్రమంలోనే బీజేపీ పార్లమెంటరీ బోర్డు పార్టీ నేషనల్ వర్కింగ్ ప్రెసిడెంట్?గా నితిన్ నబిన్?ను నియమించింది. త్వరలోనే బీజేపీ జాతీయ అధ్యక్షుడిగానూ ఆయనకు బాధ్యతలు ఇచ్చే అవకాశం ఉన్నట్లు బీజేపీ వర్గాల సమాచారం.

# ఢిల్లీ పర్యటనలో బిజీబిజీగా మంత్రి నారా లోకేష్

(మొదటి పేజీ తరువాయి)

రూపొందించిన నైపుణ్యం పోర్టల్ గురించి కేంద్రమంత్రికి వివరించారు. మంగళగిరిలో నిర్వహించిన పైలెట్ ప్రాజెక్ట్, అందులో ఎదుర్కొన్న సమస్యలు అధిగమించడానికి ఏఐ ఆధారిత ఇంటర్వ్యూ విధానం తీసుకొచ్చామని తెలిపారు. త్వరలో రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహించే నైపుణ్య గణనకు కేంద్ర సహాయం కావాలని లోకేష్ కోరారు. దీనిపై కేంద్ర మంత్రి అశ్వినీ వైష్ణవ్ సానుకూలంగా స్పందించారు. అలాగే రాష్ట్రంలో యువ పారిశ్రామికవేత్తలు, ఔత్సాహిక వ్యవస్థాపకులకు అద్భుతమైన వేదికగా ఏర్పాటు చేసిన రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్‌కు ఓ।తిబిజ స్టార్టప్ హబ్ మద్దతుగా నిలవాలని కేంద్రమంత్రిని విజ్ఞప్తి చేశారు. రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్‌లో సెంటర్ ఆఫ్ ఎక్స్ లెన్స్ ఏర్పాటుకు సహకారం అందించాలన్నారు. ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్ మిషన్ కింద రాష్ట్రంలో ఏఐ విస్తృతి వేగవంతానికి మద్దతుగా నిలవాలని కేంద్రమంత్రిని మంత్రి లోకేష్ విజ్ఞప్తి చేశారు. మంత్రి లోకేష్ వెంట కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు, కేంద్ర సహాయ మంత్రి పెమ్మసాని, ఎంపీలు ఉన్నారు. అలాగే కేంద్రమంత్రి జయంత్ చౌదరితో ఆయన భేటీ అయ్యారు. విశాఖలో జాతీయ నైపుణ్య శిక్షణ సంస్థ ఏర్పాటు చేయాలని కోరారు. అంతకుముందు తెదేపా పార్లమెంటరీ పార్టీ కార్యాలయంలో ఎంపీలతో లోకేశ్ సమావేశమయ్యారు.

# ఓట్ చోరీ వ్యవహారం కాంగ్రెస్‌దే

- ఇండియా కటమికి దానితో సంబంధం లేదు
- కాశ్మీర్ సిఎం ఒమర్ అబ్దుల్లా సంచలన వ్యాఖ్య

**శ్రీనగర్,డిసెంబర్ 15 (పిసిడబ్ల్యూ న్యూస్) :** ఓట్ల చోరీ ఆరోపణలతో విపక్ష పార్టీలు కేంద్రాన్ని లక్ష్యంగా చేసుకుంటున్నాయి. ముఖ్యంగా కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ దీన్ని ప్రధాన అస్త్రంగా మలచుకున్నారు. ఈ క్రమంలోనే ప్రతిపక్ష 'ఇండియా' కూటమిలోని ఎన్‌సీ నేత, జమ్మూకశ్మీర్ సీఎం ఒమర్ అబ్దుల్లా కీలక వ్యాఖ్యలు చేశారు. ఓట్ల చోరీ అంశాన్ని కాంగ్రెస్ లేవనెత్తుతోందని, దీనికి 'ఇండియా' కూటమికి ఎటువంటి సంబంధం లేదని స్పష్టం చేశారు. కాంగ్రెస్ ఆరోపిస్తున్న ఓట్ల చోరీ, ఎన్నికల్లో అక్రమాలపై సీఎం ఒమర్ అబ్దుల్లా మాట్లాడుతూ.. ఇండియా కూటమికి ఈ వ్యవహారంతో ఎటువంటి సంబంధం లేదు. ప్రతి పార్టీకి తన సొంత అజెండాను నిర్దేశిరచుకునే స్వేచ్ఛ ఉంది. ఓట్ల చోరీ, ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్)లను హస్తం పార్టీ తన ప్రధాన అంశాలుగా చేసుకుంది. ఏం చేయాలో వాళ్లకి మనం చెప్పలేం కదా అని అన్నారు. ఈ అంశంపై కాంగ్రెస్ దిల్లీలో 'ఓట్ చోర్... గద్దీ ఛోడ్' బహిరంగ సభ నిర్వహించిన మరుసటి రోజే ఆయన స్పందించారు.'ఇండియా' కూటమి పరిస్థితి వెంటిలేటర్‌పై ఉన్నట్లుందని ఒమర్ అబ్దుల్లా ఇటీవల వ్యాఖ్యానించిన విషయం తెలిసిందే. బిహార్ ఎన్నికల విషయంలో విపక్ష కూటమి పట్టింపు లేనట్లుగా వ్యవహరించిందని ఆరోపించారు. మరోవైపు.. దిల్లీ సభలో రాహుల్ గాంధీ ప్రసంగిస్తూ.. కేంద్రంలోని మోదీ సర్కారును గద్దె దించేందుకు కాంగ్రెస్ కంకణం కట్టుకుందని, సత్యం.. అహింసా మార్గంలోనే దానిని సాధిస్తామన్నారు. భాజపా కోసం ఎన్నికల సంఘం పనిచేస్తోందని ఆరోపించారు.

# బిజెపి నుంచి కూతురు సర్పంచ్

## - బిఆర్ఎస్ నుంచి తండ్రి ఉప సర్పంచ్



**జనగామ,డిసెంబర్ 15 (పిసిడబ్ల్యూ న్యూస్) :** రెండో విడత సర్పంచ్ ఎన్నికల్లో పలు ఆసక్తికర ఘటనలు చోటు చేసుకుంటున్నాయి. తాజాగా జనగామ జిల్లా వెంకిర్యాల గ్రామ పంచాయతీ ఎన్నికల్లో ఆసక్తికర పరిణామం చోటుచేసుకుంది. వెంకిర్యాలలో బీజేపీ బలపరిచిన గొల్లపల్లి అలేఖ్య సర్పంచ్‌గా విజయం సాధించగా, ఆమె తండ్రి గొల్లపల్లి పర్శయ్య ఉప సర్పంచ్‌గా ఎన్నికయ్యారు. ఉప సర్పంచ్ ఎన్నికల్లో వార్డు సభ్యులు బీఆర్ఎస్, కాంగ్రెస్ అభ్యర్థులకు సమానంగా మద్దతు పలకడంతో సర్పంచ్ అలేఖ్య తన ఓటును బీఆర్ఎస్ మద్దతుదారుడైన తన తండ్రి గొల్లపల్లి పర్శయ్యకు వేయడంతో బీఆర్ఎస్ ఉప సర్పంచ్‌గా తండ్రి, సర్పంచ్‌గా కుమారై గెలుపొందడం విశేషం.

# మద్యం సేవించి వాహనం నడపటం మీకు, మీ కుటుంబానికి క్షేమం కాదు

**వరంగల్ పోలీస్ కమిషనర్ సన్‌ప్రీత్ సింగ్**



**హన్మకొండ,డిసెంబర్ 15 (పిసిడబ్ల్యూ న్యూస్) :** వాహనదారులు మద్యం సేవించి వాహనం నడపటం ద్వారా మీకు, మీ కుటుంబానికి క్షేమకరం కాదని వరంగల్ పోలీస్ కమిషనర్ హితవు చేసారు. మద్యం సేవించి వాహనం నడపటం ద్వారా జరిగే రోడ్డు ప్రమాదాలతో పాటు, ఈ ప్రమాదాల కారణంగా ఇరువైపు కుటుంబాలు రోడ్డున పడటమే కాకుండా రోడ్డు ప్రమాదాల కారణంగా క్షత గాత్రులుగా మారటంతో కాదు, మరి కొద్ది మంది అంగవైకల్యంతో ఎంతో మంది వాహనదారులు, సాధరణ ప్రజలు జీవన పోరాటం చేస్తున్నారని పోలీస్ కమికషనర్ వెల్లడిపరచారు. ఇలాంటి రోడ్డు ప్రమాదాల నివారణకై వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో ప్రత్యేక చర్యలు తీసుకొబడుతోందని వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో అన్ని పోలీస్ స్టేషన్ల ప్రత్యేక డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు చేపట్టడం జరుగుతోందని, ఈ తనిఖీల్లో పట్టుబడిన వాహనదారుల పై కేసులు నమోదు చేయడం చేయడంతో పాటు వారిని కోర్టులో హాజర్పర్చడం ద్వారా వారికి జైలు శిక్ష లేదా జరిమాన విధించ బడుతోందని. రోడ్డు ప్రమాదాల నివారణకై తీసుకుంటున్న చర్యల్లో భాగంగా పోలీసులు గత వారం ట్రై సిటి పరిదిలో నిర్వహించిన డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీల్లో నమోద్కైన మొత్తం 437 కేసుల్లో కోర్టు 1,58,200/ రూపాయల జరిమానా విధించడగా, 24 మంది కొర్టు జైలు శిక్ష విధించడం జరిగింది. ఇందులో వరంగల్ ట్రాఫిక్ పరిధిలో నమోద్కైన 158 కేసుల్లో 14 మంది జైలు శిక్ష విధించగా, 72,900/- రూపాయలు జరిమానా విధించడం జరిగింది. ఇదే విధంగా కాజీపేట పరిధిలో 142 కేసుల్లో 9మందికి జైలు శిక్ష, మిగితా కేసుల్లో 79,500/ జరిమానా, హన్మకొండ ట్రాఫిక్ పరిధిలో 137 కేసులకు గాను 5,800/ జరిమానాతో పాటు ఒక్కరి మాత్రమే జైలు శిక్ష విధించడం జరిగిందని వరంగల్ పోలీస్ కమిషనర్ వెల్లడిరచారు. ఇకన్కైనా వాహనదారులు తమ కుటుంబాలను దృష్టిలో వుంచుకోని మద్యం సేవించి వాహనం నడపోద్దని, ఇలాంటి చర్యలకు పాల్పడితే జైలు జీవితం తప్పదని పోలీస్ కమిషనర్ వాహన దారులను హెచ్చరించారు.

# సైబర్ క్రైమ్ అన్లైన్ యాప్‌పై పూర్తి అవగాహన ఉండాలి

**- సైబర్ నేరాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి:జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి**



**ఖమ్మం ప్రతినిధి, డిసెంబర్ 15 (పిసిడబ్ల్యూ న్యూస్) :** ప్రజలు సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని, డిజిటల్‌గా అరెస్ట్ చేస్తామని బెదిరించి, డబ్బులు డిమాండ్ చేసే సైబర్ నేరగాళ్ళ మాయమాటలు నమ్మి మోసపోవద్దని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు. సోమవారం కలెక్టరేట్ లోని కలెక్టర్ ఛాంబర్ లో సైబర్ క్రైమ్ కు సంబంధించి రూపొందించిన పోస్టర్ ను జిల్లా కలెక్టర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ, వ్యక్తిగత సమాచారాన్ని, ముఖ్యంగా పాస్‌వర్డ్‌లు, బ్యాంక్ వివరాలు, ఓటిపి లను ఎవరితోనూ పంచుకోవద్దని తెలిపారు. అపరిచిత లింక్‌లపై క్లిక్ చేయవద్దని, ఫోన్ ద్వారా వచ్చిన అటాచ్‌మెంట్‌లను తెరవవద్దని సూచించారు. డబ్బును బదిలీ చేయమని, నగదు తీసుకుని ఇవ్వమని కోరే ఎటువంటి అభ్యర్థనలను విశ్వసించవద్దని అన్నారు. ఏదైనా మోసానికి గురైనట్లు భావిస్తే, వెంటనే సైబర్ క్రైమ్ పోలీసులకు లేదా సంబంధిత అధికారులకు ఫిర్యాదు చేయాలని కలెక్టర్ తెలిపారు. ప్రస్తుతం జరుగుతున్న సైబర్ నేరాలు, ఆన్‌లైన్ మోసాలు, నకిలీ ఖాతాలు, సైబర్ బుల్లీయింగ్, సైబర్ స్టాకింగ్, ఫోటోలు, వీడియోల మార్పు చేయడం, మహిళలు, చిన్నారులపై ఆన్‌లైన్ లైంగిక నేరాలు వంటి అంశాలపై జాగ్రత్తలు పాటించాల న్నారు. వ్యక్తిగత సమాచారాన్ని తెలియని వ్యక్తులతో లేదా అసురక్షిత సోషల్ మీడియా ప్లాట్‌ఫార్మ్‌లలో పంచుకోవద్దని కలెక్టర్ సూచించారు. ఆన్‌లైన్ బెట్టింగ్, నకిలీ ప్రొఫైల్ మోసాలు, డిజిటల్ వేదికల్లో అవగాహన కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారిణి ఏ. పద్మశ్రీ, సైబర్ క్రైమ్ ఏసీపీ ఫణిందర్, సిఐ నరేష్, ఎస్సై విజయ్ కుమార్, అధికారులు, పాల్గొన్నారు.

# స్టేట్ ర్యాంకర్లు ప్రభుత్వ ఉద్యోగాలు సాధించాలి

**పట్టుదలతో శ్రమిస్తే కోరుకున్న లక్ష్యాన్ని సాధించవచ్చు**

**ఎం.పి.హెచ్.డబ్ల్యు (ఫిమేల్) పరీక్షా ఫలితాల్లో స్టేట్ ర్యాంకులు కైవసం చేసుకున్న మహిళా ప్రాంగణం విద్యార్థినిలను అభినందించిన జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి**





**ఖమ్మం ప్రతినిధి, డిసెంబర్ 15 (పిసిడబ్ల్యూ న్యూస్) :** అవకాశాలను సద్వినియోగం చేసుకుంటూ విద్యార్థులలో ఉన్న నైపుణ్యానికి కృషి తోడైతే అద్భుత విజయాలు సాధ్యం అవుతాయని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు.సోమవారం కలెక్టరేట్ లోని కలెక్టర్ చాంబర్ లో ఎం.పి.హెచ్.డబ్ల్యు (ఫిమేల్) పరీక్షా ఫలితాలలో స్టేట్ ర్యాంకులు కైవసం చేసుకున్న మహిళా ప్రాంగణం విద్యార్థినులకు కలెక్టర్ మిఠాయిలు పంచి అభినందించారు. రాష్ట్రస్థాయిలో రెండు, నాలుగు, ఐదు, ఏడు, ఎనిమిది, పదవ ర్యాంకులు, జిల్లాస్థాయిలో మొదటి 15 ర్యాంకులు సాధించటంతో పాటు గత మూడేళ్లుగా వరుసగా రాష్ట్రస్థాయి ర్యాంకుల్ని కైవసం చేసుకోవడానికి విద్యార్థినులకు ఉత్తమ శిక్షణ అందిస్తున్న మహిళా ప్రాంగణం మేనేజర్ వేల్పుల విజేతను కలెక్టర్ ప్రశంసించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ.. పేద విద్యార్థినులు, ఏజెన్సీ ప్రాంతానికి చెందిన వారు స్థానిక మహిళా ప్రాంగణంలో చదువుకొని రాష్ట్రస్థాయిలో గుర్తింపు తెచ్చుకోవడం గర్వంగా ఉందన్నారు. విద్యార్థులు చిన్నప్పుడే ఒక లక్ష్యాన్ని ఏర్పరుచుకొని తదనుగుణంగా శ్రమిస్తే తప్పకుండా అనుకున్న లక్ష్యాన్ని చేరుకుంటారని, దీనికి ఈ ఫలితాలే తార్కానమని తెలిపారు. ఇంతటితో ఆగకుండా మరింత ప్రతిభతో ముందుకు వెళ్లి ప్రభుత్వ ఉద్యోగాలను సైతం సాధించి తమ కాళ్ళపై తాము నిలబడాలని అభిలాషించారు. **ర్యాంకులు పొందినవారు :** జబ్బా పావని -స్టేట్ రెండవ ర్యాంకు, మచ్చా శ్రావణి - స్టేట్ నాల్గవ ర్యాంకు, దేవత్ సంధ్యవిక -స్టేట్ 5వ ర్యాంక్, చిదిం మౌనిక- స్టేట్ 7 వ ర్యాంకు, బానోతు కల్పన-స్టేట్ 8 వ ర్యాంకు, పగిడిపల్లి రాజేశ్వరి- స్టేట్ 10 వ ర్యాంకు సాధించారు. ఈ కార్యక్రమంలో మహిళా ప్రాంగణం సిబ్బంది నాగ సరస్వతి, స్పందన, మల్లిక, సుదీర్, సుకన్య, మౌనిక, లాలయ్య తదితరులు పాల్గొన్నారు.

# న్యాయవాదుల రక్షణ చట్టం కోసం న్యాయవాదులు ఐక్యంగా పోరాడాలి

**ఐఎల్‌పిఎ 5వ రాష్ట్ర సదస్సును విజయవంతం చేయండి**

**కరీంనగర్ జిల్లా బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి అరుణ్ కుమార్**



**కరీంనగర్,డిసెంబర్ 15 (పిసిడబ్ల్యూ న్యూస్) :** సామాన్య ప్రజల న్యాయం కోసం నిత్యం పోరాడే న్యాయవాదులకు రక్షణ లేకుండా పోయిందని, ప్రజల రక్షణ కోసం ఎన్నో చట్టాలను రూపకల్పన చేయడంలో కీలకపాత్ర పోషించే న్యాయవాదులకు రక్షణ చట్టం లేదని, న్యాయవాద రక్షణ చట్టం కోసం దేశవ్యాప్తంగా ఉన్న న్యాయవాదులు ఐక్యంగా పోరాటం చేయాలని కరీంనగర్ బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి కందుల అరుణ్ కుమార్ అన్నారు. ఈ నెల 20 న కొత్తగూడెం జిల్లా కేంద్రంలో జరుగు ఇండియన్ లీగల్ ప్రొఫెషనల్స్ అసోసియేషన్ 5వ రాష్ట్ర సదస్సు గోడ పత్రికలను సోమవారం కరీంనగర్ జిల్లా కోర్టు ఆవరణలో విడుదల చేసి ఆయన మాట్లాడారు. దాదాపు అన్ని వర్గాలకు రక్షణ చట్టాలున్నాయని, న్యాయాన్ని కాపాడే న్యాయవాదుల కే రక్షణ చట్టం లేకపోవడం శోచనీయం అని ఆయన అన్నారు. సమాజంలో అత్యున్నత విద్యతో పాటు రాజ్యాంగాన్ని అధ్యయనం చేసిన ఉన్నత విద్యావంతులైన న్యాయవాదుల పోరాటం ద్వారా న్యాయవాదుల రక్షణతో పాటు సామాన్యులకు మేలు జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఐ ఎల్ పి ఎ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ సాయిని నరేందర్ మాట్లాడుతూ పూలే, అంబేద్కర్ సిద్ధాంత పునాదితో న్యాయవాదుల వృత్తిపరమైన అభివృద్ధితో పాటు సామాజిక చైతన్యం, సామాజిక న్యాయం కోసం ఐ ఎల్ పి ఎ చేస్తున్న పోరాటంలో న్యాయవాదులు కలిసిరావాలని విజ్ఞప్తి చేశారు. ఈ నెల 20 న కొత్తగూడెంలో జరుగు రాష్ట్ర సదస్సులో రాజ్యాంగ విలువలు - ఎస్సీ, ఎస్టీ, ఓబీసీ, మైనార్టీ ప్రజల హక్కులు, ఇ డబ్ల్యు ఎస్ కు లేని నిబంధన ఓబీసీ లకు ఎందుకు, మహిళా కోటాలో బహుజన కోటా, న్యాయవాద రక్షణ చట్టం అనే నాలుగు అంశాలపై జరుగు సదస్సుకు ముఖ్య అతిథులుగా మాజీ హై కోర్టు జడ్జి, మాజీ జాతీయ ఓబీసీ కమిషన్ ఛైర్మన్ జస్టిస్ ఈశ్వరయ్య, విశిష్ట అతిథులుగా కొత్తగూడెం జిల్లా జడ్జి పాటిల్ వసంత్, అదనపు జిల్లా జడ్జి ఎస్ సరిత, గౌరవ అతిథులుగా రిటైర్డ్ ఐ ఎ ఎస్ అధికారి టి చిరంజీవులు, కొత్తగూడెం జిల్లా బార్ అసోసియేషన్ అధ్యక్షులు లక్కినేని సత్యనారాయణ, ఐ ఎల్ పి ఎ జాతీయ అధ్యక్షులు సుజాత కె చౌదంటే లు హారవుతారని తెలిపారు. ఇట్టి సమావేశానికి ఉమ్మడి ఖమ్మం జిల్లాతో పాటు రాష్ట్ర నలుమూలల నుండి న్యాయవాదులు పెద్ద ఎత్తున తరలిరావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఐ ఎల్ పి ఎ రాష్ట్ర నాయకులు పొడిచేటి శ్రీనివాస్, వెన్నపూజ పరశురాజ్, న్యాయవాదులు రఘునందన్ రాజు, వాసాల నరేష్, ప్రభాకర్, పి. వేణుగోపాల్, ప్రియాంక, అనూష, నిషాని రాజేందర్, స్రవంతి, కిరణ్మయి, న్యాయశాస్త్ర విద్యార్థులు రోజ, నిష, మమ త, సంగీత, శ్రావణి, మేఘన తదితరులు పాల్గొన్నారు.

# రానా నా ఇంటి బిడ్డ

**● గ్రామాభివృద్ధే కాంగ్రెస్ లక్ష్యం: డాక్టర్ మట్టా దయానంద్**





**కల్లూరు, డిసెంబర్ 15 (పిసిడబ్ల్యూ న్యూస్) :** రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో మండలంలోని పలు గ్రామాల్లో విస్తృతంగా పర్యటించారు. సోమవారం రఘునాథ బంజర గ్రామంలో నిర్వహించిన ఎన్నికల ప్రచారంలో ఆయన పాల్గొని కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను భారీ మెజారిటీతో గెలిపించాలని ప్రజలను కోరారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ మాట్లాడుతూ గ్రామాల సమగ్ర అభివృద్ధికి కాంగ్రెస్ పార్టీ పాలన తప్పనిసరిగా అవసరమని పేర్కొన్నారు. రాబోయే మూడు సంవత్సరాలలో గ్రామానికి 100 ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేయిస్తానని హామీ ఇచ్చారు. అలాగే ఎస్సీ, బీసీ కాలనీల స్మశాన వాటికలకు వెళ్లే రోడ్లను సీసీ రోడ్లుగా అభివృద్ధి చేస్తామని తెలిపారు. గ్రామ కంఠంలో భూములు కోల్పోయిన అర్హులకు బీసీ రుణాలు అందేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.గ్రామ కాంగ్రెస్ అభ్యర్థి కుక్కా సుధారాణి రానాను ఉద్దేశించి మాట్లాడుతూ రానా నా ఇంటి బిడ్డ గ్రామ సమస్యలపై నేరుగా ప్రశ్నించి, పని పూర్తయ్యే వరకు వెంటపడి చేయించుకునే వ్యక్తి అని ప్రశంసించారు. ఇలాంటి నాయకుడిని ఎన్నుకుంటే గ్రామానికి గణనీయమైన అభివృద్ధి సాధ్యమవుతుందని పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి కుక్కా సుధారాణి రానా కత్తెర గుర్తుపై ఓటు వేసి గెలిపించి గ్రామాభివృద్ధికి తోడ్పడాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు, కాంగ్రెస్ కార్యకర్తలు, నాయకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ప్రశాంత ఎన్నికల నిర్వహణకు ప్రతి ఒక్కరూ సహకరించాలి

**● ఎన్నికల నియమావళిని ఉల్లంఘిస్తే కఠిన చర్యలు**

**● కల్లూరు ఏసిపి వసుంధర యాదవ్**

**● సమస్యాత్మక పోలింగ్ స్టేషన్‌లను సందర్శించిన ఏసిపి**





**కల్లూరు, డిసెంబర్ 15 (పిసిడబ్ల్యూ న్యూస్) :** ప్రశాంత ఎన్నికల నిర్వహణకు ప్రతి ఒక్కరూ సహకరించాలని, ఎన్నికల నియమావళిని ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తప్పవని కల్లూరు ఏసిపి వసుంధర యాదవ్ అన్నారు. మూడో విడత గ్రామపంచాయతీ ఎన్నికల నేపథ్యంలో వియం బంజర మండలంలోని పలు సమస్యాత్మక పోలింగ్ స్టేషన్లను కల్లూరు ఏసిపి వసుంధర యాదవ్ సోమవారం సందర్శించారు. ఈ సందర్భంగా పటిష్ట బందోబస్త్ ఏర్పాట్లను పరిశీలించారు. ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు జరిగే విధంగా ప్రతిఒక్కరు సమన్వయం పాటించాలని విజ్ఞప్తి చేశారు. ఎన్నికల నియమావళిని ఉల్లంఘిస్తే చర్యలు తప్పవని, శాంతియుత ఎన్నికల నిర్వహణకు అభ్యర్థులు, స్థానిక ప్రజలకు, రాజకీయ నాయకులు సహకారం అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో సిఐ ముత్తు లింగయ్య, ఎస్సై వెంకటేష్ పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# సత్తుపల్లి ప్రజలకు సండ్ర సందేశం



**సత్తుపల్లి, డిసెంబర్ 15 (పిసిడబ్ల్యూ న్యూస్) :** ఖమ్మం జిల్లా సత్తుపల్లి నియోజకవర్గంలోని గ్రామీణ ప్రజలందరికీ ప్రత్యేకించి రైతులు, మహిళలు, నిరుద్యోగ యువత, వృద్ధులకు టిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య వినమ్ర విజ్ఞప్తి చేశారు . మూడో విడత ఎన్నికలలో భాగంగా 17 న జరిగే స్థానిక ఎన్నికల పోలింగ్ ఉదయం 7 గంటల నుండి ఒంటిగంట వరకు పోలింగ్ ఉంటుందని ప్రతి ఒక్కరు గమనించాలని కోరారు.మూడో విడత గ్రామపంచాయతీ ఎన్నికల నేపథ్యంలో సత్తుపల్లి నియోజకవర్గంలోని అన్ని గ్రామపంచాయతీలలో ఎన్నికలు జరగనున్న విషయం మనందరికీ తెలిసిందే.మొదటి విడత మరియు రెండో విడత గ్రామపంచాయతీ ఎన్నికల్లో అధికార పార్టీ ప్రలోభాలకు తలవంచకుండా గ్రామీణ ప్రజలు చైతన్యవంతులుగా ఆలోచించి ప్రతిపక్ష బిఆర్ఎస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులను భారీ మెజార్టీతో గెలిపించిన విషయం ప్రజాస్వామ్య స్ఫూర్తికి నిదర్శనం అని ప్రశంసించారు. రైతులకుబిఆర్ఎస్ ప్రభుత్వం హయాంలో రైతు బంధు, రైతు బీమా, సాగునీరు, నిరంతర విద్యుత్ వంటి పథకాలు రైతుకు భరోసాగా నిలిచాయి. నేడు రైతులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి గ్రామపంచాయతీ స్థాయిలో ప్రభుత్వాన్ని ప్రశ్నించగలిగేది బిఆర్ఎస్ పార్టీ బలపరిచిన ప్రజాప్రతినిధులే అని అన్నారు.మహిళలకు ఆర్థిక భద్రత, స్వయం సహాయక సంఘాల బలోపేతం, సంక్షేమ పథకాల సమర్థ అమలు బిఆర్ఎస్ పాలనలో సాధ్యమైంది అని తెలిపారు. మహిళల సమస్యలపై గ్రామ స్థాయిలో పోరాడే శక్తి బిఆర్ఎస్ అభ్యర్థులకే ఉందిని అన్నారు.నిరుద్యోగ యువతకుగ్రామీణ అభివృద్ధి జరిగితేనే యువతకు ఉపాధి అవకాశాలు కలుగుతాయి అన్నారు. గ్రామపంచాయతీల్లో బిఆర్ఎస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులు గెలిస్తే యువత సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి పరిష్కారం కోసం పోరాడగలుగుతారని తెలియజేశారు. వృద్ధులకుపింఛన్లు, సంక్షేమ పథకాలు, గౌరవప్రదమైన జీవితం బిఆర్ఎస్ పాలనలో బలంగా అమలయ్యాయని, వృద్ధుల హక్కుల కోసం గ్రామ స్థాయిలో నిలబడే ప్రతినిధులు ఎంతైనా అవసరం ఉందని అన్నారు.గ్రామపంచాయతీ ఎన్నికలు కేవలం స్థానిక ఎన్నికలు మాత్రమే కాకుండా మీ అవసరాలు, మీ హక్కులను ప్రభుత్వాన్ని ప్రశ్నించే వేదికలు అన్నారు.సత్తుపల్లి నియోజకవర్గంలోని అన్ని గ్రామపంచాయతీలలో పోటీ చేస్తున్న బిఆర్ఎస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థులను పార్టీ మద్దతుదారులైన వార్డు మెంబర్లను వారి అమూల్యమైన గుర్తులపై ఓట్లు వేసి గెలిపించాలని సత్తుపల్లి నియోజకవర్గ ప్రజానీకాన్ని హృదయపూర్వకంగా కోరుతున్నాను అని ఆయన అన్నారు. బిఆర్ఎస్ పార్టీ తరఫున సత్తుపల్లి మాజీ శాసనసభ్యుడిగా గ్రామపంచాయతీల అభివృద్ధి కోసం, రైతులు, మహిళలు, యువత, వృద్ధుల హక్కుల కోసం ప్రభుత్వంపై పోరాడే బాధ్యతను నేను స్వీకరిస్తున్నాను సండ్ర తెలిపారు.

## అఖిలభారత మహాసభలు జయప్రదం చేయండి



**వేంసూరు, డిసెంబర్ 15 (పిసిడబ్ల్యూన్యూస్):** డిసెంబర్ 31 నుండి 2026 జనవరి 4 వరకు విశాఖపట్నం నగరంలో ఐదు రోజులపాటు జరగనున్న సీఐటీయూ అఖిలభారత మహాసభలను జయప్రదం చేయాలని మండల కార్యదర్శి మల్లూరు చంద్రశేఖర్ పిలుపునిచ్చారు. సీఐటీయూ తెలంగాణ రాష్ట్ర కమిటి, మెదక్ రాష్ట్ర మహాసభ ఇచ్చిన పిలుపులో భాగంగా కార్మికుల ఇండ్ల వద్ద సీఐటీయూ జెండా ఆవిష్కరణ కార్యక్రమంలో భాగంగా మర్లపాడు గ్రామంలో మండల కార్యదర్శి మల్లూరు చంద్రశేఖర్ ఇంటి ముందు జెండా ఆవిష్కరణ చేశారని తెలిపారు. అనంతరం అఖిల భారత మహాసభలు జయప్రదంగా జరగాలని కోరారు. మల్లూరు మాట్లాడుతూ లేబర్ కోడ్ లు రద్దు, ఇతర సమస్యల పరిష్కారం కోసం మహాసభలలో తీర్మానాలు చేయనున్నారని తెలిపారు. అఖిల భారత మహాసభల కరపత్రాలు పంపిణీ చేశారు.కావూరి భగత్ సింగ్, బొందల యాకోబు, డంకర శ్రీను, మల్లూరు వెంకటేశ్వరీ తదితరులు పాల్గొన్నారు.

## మర్లపాడులో బొందల యాకోబు విస్తృత ప్రచారం





**వేంసూరు, డిసెంబర్ 15 (పిసిడబ్ల్యూన్యూస్) :** మండల పరిధిలోని మర్లపాడు గ్రామంలో మూడో విడతలో భాగంగా ఈ నెల 17 న జరగనున్న స్థానిక సంస్థల ఎన్నికలలో సీపీఎం బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి బొందల యాకోబు సోమవారం విస్తృత ప్రచారం చేపట్టారు. ప్రచారానికి ముగింపు రోజైన సోమవారం గ్రామంలో అంబేద్కర్ కాలనీలో, వేంసూరు రోడ్డులో, భీమవరం రోడ్డులో గడప గడపకు కాలి నడకన వెళ్లి ఓటర్లను17 రకాల సమస్యల పరిష్కారం కోసం ముద్రించిన కరపత్రాలను ఇచ్చి తన గుర్తు క్రికెట్ బ్యాట్ కు ఓట్లు వేయాలని యాకోబు అభ్యర్థించారు. గ్రామ సమస్యల పరిష్కారం కోసం పని చేస్తానని ప్రజలకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సీపీఎం మండల కమిటి సభ్యులు మల్లూరు చంద్రశేఖర్, కావూరి భగత్ సింగ్, డంకర శ్రీను తదితరులు పాల్గొన్నారు.

### నూతనంగా ఎన్నికైన మాజీ సర్పంచ్ నకరికంటి ప్రసన్న రాబర్ట్, వార్డ్ మెంబర్లకు ఘన సత్కారం.. మాజీ ఎమ్మెల్యే భాస్కర్ రావు

**మాడుగులపల్లి/డిసెంబర్ 15 (పిసిడబ్ల్యూన్యూస్) :** రెండవ విడత స్థానిక ఎన్నికలలో మాడుగులపల్లి మండలం లోని కుక్కడం బిఆర్ఎస్ సర్పంచ్ నకిరేకంటి ప్రసన్న రాబర్ట్. కాంగ్రెస్ అభ్యర్థి పై 232 ఓట్ల మెజారిటీ తో గెలుపొందిన సర్పంచ్, వార్డు సభ్యులు మౌనిక, మధులత, మహేందర్, భవాని, మస్తాన్ ఏడుకొండలు లను,విజయ డంకా మోగించిన సందర్బంగా,వారిని మిర్యాలగూడ బిఆర్ఎస్ మాజీ శాసనసభ్యులు నల్లమోతు భాస్కర్ రావు, యువనాయకులు నల్లమోతు సిద్దార్థా, శాలువాతో సన్మానించి వారికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు, మాజీ సర్పంచ్ అలుగుబెల్లి గోవింద్ రెడ్డి పార్టీ ముఖ్య కార్యకర్తలు తదితరులున్నారు.



# కిసాన్ నగర్‌లో రోడ్లు, డ్రైనేజీ సమస్యను పరిష్కరించాలని బిజెపి నేత సోమిడి వేణు ప్రసాద్ " పొర్లు దండాలు "

- మూడో డివిజన్లోని సమస్యలు పరిష్కరించాలని ఎన్నోమార్లు వినతిపత్రం ఇచ్చిన చలనం లేదు..
- మా కిసాన్ నగర్ అభివృద్ధి లో వెనుకబడిపోయింది.
- తక్షణం రోడ్లు మురికి కాలువల సమస్య పరిష్కరించాలి...
- బిజెపి దళిత మోర్చా జిల్లా అధ్యక్షులు,కాంటెస్టెడ్ కార్పొరేటర్ సోమిడి వేణు ప్రసాద్...





**కరీంనగర్,డిసెంబర్15(పిసిడబ్ల్యూ న్యూస్):**కరీంనగర్ స్మార్ట్ సిటీ పరిధిలోని మూడో డివిజన్ కిసాన్ నగర్ ప్రాంత అభివృద్ధి కోసం, డివిజన్ పరిధిలోని రోడ్ల ,డ్రైనేజీ ల సమస్యల పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ సోమవారం రోజున స్థానిక బిజెపి నేత , కంటెస్టెడ్ కార్పొరేటర్ సోమిడి వేణు ప్రసాద్ నిరసన కార్యక్రమం చేపట్టారు. కిసాన్ నగర్ బీడీ కంపెనీ నుండి మీ సేవ వరకు సోమిడి వేణు మా ప్రాంతాన్ని అభివృద్ధి చేయండి అని పోర్లు దండాలు పెట్టి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సోమిడి వేణు మాట్లాడుతూ కిసాన్ నగర్ ప్రాంత అభివృద్ధి విషయంలో గత ప్రజా ప్రతినిధులు, ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరించిందని ఆరోపించారు. జిల్లా అధికారులకు, కరీంనగర్ మున్సిపల్ కార్పొరేషన్ అధికారులకు, ప్రజా ప్రతినిధులకు అనేకమార్లు ఇక్కడి ప్రాంత అభివృద్ధి కోసం వినతి పత్రాలు సమర్పించిన సమస్యలను పరిష్కరించుదామన్న ఆలోచన చేయలేదన్నారు. డివిజన్ ప్రాంత ప్రజల సమస్యలను పట్టించుకోకపోవడం బాధాకరమన్నారు. డివిజన్లో కనీస మౌలిక వసతులైన రోడ్లు, డ్రైనేజీ సమస్యలను పరిష్కరించకపోవడం దారుణం అన్నారు. వర్షాకాలంలో ఇక్కడి ప్రాంతంలోని రోడ్లు, మురికి కాలువల పరిస్థితి దారుణంగా మారి, రోడ్లన్నీ అస్తవ్యస్తంగా తయారవుతున్నాయన్నారు. ఎన్నోమార్లు వినతి పత్రాలు సమర్పించిన ఫలితం లేకపోవడంతోనే, బిజెపి ఆధ్వర్యంలో ఈ నిరసన కార్యక్రమం చేపట్టడం జరిగిందన్నారు. ప్రజలు తీవ్రంగా ఇక్కడి ప్రాంతంలో ఎదుర్కొంటున్న ప్రధాన రోడ్లు, డ్రైనేజీ సమస్యలను ఇప్పటికైనా పరిష్కరించి డివిజన్ ప్రజలకు న్యాయం చేయాలని ఆయన ఈ సందర్భంగా కోరారు. ఈ నిరసన కార్యక్రమంలో బిజెపి నాయకులు మెంగని రాజయ్య, బండిపల్లి సంజీవ్,గాలి సురేష్, కళ్యాణ్,సుమన్ చాడ ఆనంద్ మేకల సాయి, కార్యకర్తలు, స్థానిక డివిజన్ ప్రజలు పాల్గొన్నారు.

# అభివృద్ధే లక్ష్యంగా పని చేయాలి...

- నూతన సర్పంచులకు ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి హితవు...







**తిమ్మాపూర్,డిసెంబర్15(పీసీడబ్ల్యూ న్యూస్):**గ్రామ పంచాయతీ ఎన్నికల్లో ఎన్నికైన సర్పంచులు అభివృద్ధే లక్ష్యంగా పని చేయాలని మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ హితవు పలికారు.మానకొండూర్ నియోజకవర్గవ్యాప్తంగా జరిగిన రెండో విడత పంచాయతీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ మద్దతుతో గెలుపొందిన సర్పంచులు, వార్డు సభ్యులు సోమవారం ఎల్ఎండీ కాలనీలోని క్యాంపు కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసేందుకు వచ్చినప్పుడు వారిని శాలువాలతో సత్కరించారు.ఈ సందర్భంగా డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ ప్రజల మద్దతుతో గెలుపొందిన సర్పంచులు, వార్డు సభ్యులు ప్రజల సమస్యల పరిష్కారానికి చిత్తశుద్ధితో పాటుపడాలన్నారు. ముఖ్యంగా గ్రామంలో పారిశుద్ధ్యం, డ్రైనేజీ వ్యవస్థ, మంచినీరు,విద్యుత్ వంటి సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించాలన్నారు. గ్రామాభివృద్ధితోపాటు ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించినప్పుడు వారి అభిమానాన్ని చూరగొంటారన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ఇప్పటి వరకు రెండు విడతల్లో జరిగిన పంచాయతీ ఎన్నికల్లో మెజార్టీ పంచాయతీలను కాంగ్రెస్ పార్టీ మద్దతుదారులే కైవసం చేసుకున్నారని ఆయన చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి,సంక్షేమ పథకాలతో లబ్ధిపొందడం వల్లనే ప్రజలు పంచాయతీ ఎన్నికల్లో కాంగ్రెస్ కు పట్టంగట్టారన్నారు. ఇదే హవా మూడో విడత ఎన్నికల్లోనూ కొనసాగుతోందని ఆయన చెప్పారు. కాంగ్రెస్ పార్టీలో అంతర్గత ప్రజాస్వామ్యం మెండని, అందుకే పలు గ్రామాల్లో ఇద్దరు,ముగ్గురు కాంగ్రెస్ మద్దతుదారులు పోటీ పడ్డారని, ఈ కారణంగానే ఆయా గ్రామాల్లో గెలుపు చేజారిపోయిందని ఎమ్మెల్యే కవ్వంపల్లి పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఒగ్గు దామోదర్, ఇల్లంతకుంట, బెజ్జంకి, మానకొండూర్ మండలాల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కోమటిరెడ్డి భాస్కర్ రెడ్డి, ముక్కిస రత్నాకర్ రెడ్డి, నందగిరి రవీంద్రచారి, మండల పరిషత్ మాజీ అధ్యక్షులు శ్రీగిరి రంగారావు, ఊట్కూరి వెంకటరమణారెడ్డి, గుడిసె అయిలయ్య, పార్టీ నాయకులు తుమ్మనపల్లి శ్రీనివాసరావు, గోపు మల్లారెడ్డి, కుంట రాజేందర్ రెడ్డి, గంకిడి లక్ష్మారెడ్డి, తుమ్మనపల్లి సంధ్య, బి.రాఘవరెడ్డి, ఐరెడ్డి మహేందర్ రెడ్డి, బుధారపు శ్రీనివాస్, మామిడి అనిల్ కుమార్, చింతల లక్ష్మారెడ్డి, పోలు రాము, రమేశ్, గట్టు తిరుపతి, మధుకర్ రెడ్డి, గూడెల్లి శ్రీకాంత్, బైర సంతోష్, కంకణాల రాంప్రసాద్ రెడ్డి, మల్లికార్జున్, చిలువేరు శ్రీనివాస్ రెడ్డి కవ్వ పద్మ, చింతల పద్మ, నేరెళ్ల విజయ్ గౌడ్, ఎస్.రమేశ్,నవీన్ రెడ్డి, బుర్ర శ్రీధర్, రెడ్డి, మాడ తిరుపతిరెడ్డి, తాళ్లపల్లి సంపత్ గౌడ్, హరీష్, మీస సత్యనారాయణ,పాకాల వందన, ద్యావ శ్రీనివాస్ రెడ్డి, నల్ల శ్రీనివాస్ రెడ్డి, ముస్కుల శ్రినివాస్ రెడ్డి, ఆర్ తిరుమల్, సాయిరి దేవయ్య, రామిడి తిరుపతి ,శ్రీకాంత్ గౌడ్, వేగోళం శ్రీనివాస్ గౌడ్, అచ్యుత్ గౌడ్, టేకుమల్ల అంజయ్య పాల్గొన్నారు.

# బెదిరింపులు ప్రజాస్వామ్యానికి విరుద్ధం




- రెచ్చగొట్టడమే ప్రజా ప్రభుత్వమా
- నిబద్ధత కలిగిన వానినీ గెలిపించండి
- కోట్ల రూపాయలతో చెన్నూరు ని అభివృద్ధి చేశా
- ఓడిపోతాననే వాడే బెదిరింపులకు పాల్పడతారు
- 100 ఇళ్ల నిరుపేదలు ఏం పాపం చేశారు
- చెన్నూరును మండల కేంద్రంగా చేస్తా
- బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య





**కల్లూరు, డిసెంబర్ 15 (పిసిడబ్ల్యూ న్యూస్) :**ఓడిపోతారనేవాడే బెదిరింపులకు పాల్పడతారని ఇది ప్రజాస్వామ్యానికి విరుద్ధమని ఘాటు వ్యాఖ్యలు చేశారు బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు మాజీ శాసనసభ్యులు సండ్ర వెంకట వీరయ్య.మండల పరిధిలో చెన్నూరు గ్రామంలో స్థానిక సంస్థల ఎన్నికల ప్రచారం జోరుగా కొనసాగుతోంది. బీఆర్ఎస్, సీపీఎం మద్దతుతో సర్పంచ్ అభ్యర్థిగా పోటీ చేస్తున్న జినుగు శ్రీనివాసరావు ఎన్నికల ప్రచారంలో భాగంగా బిఆర్ఎస్ మండల అధ్యక్షులు పాలెపు రామారావు ఆధ్వర్యంలో సోమవారం గ్రామంలో భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీలో సత్తుపల్లి మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్యతో పాటు పార్టీ నాయకులు, కార్యకర్తలు, పెద్ద సంఖ్యలో గ్రామస్తులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య మాట్లాడుతూ స్థానిక సంస్థల ఎన్నికలను రాజకీయాలకు ముడిపెట్టవద్దని సూచించారు. ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండే, పంచాయతీ నిధులను సక్రమంగా వినియోగించి గ్రామాభివృద్ధికి కృషి చేసే వ్యక్తిని ఎన్నుకోవాలని కోరారు. గత పదిహేనేళ్లుగా నియోజకవర్గాన్ని ప్రశాంతంగా ఉంచిన విషయాన్ని గుర్తు చేశారు.సత్తుపల్లి కాంగ్రెస్ నాయకుల వ్యవహార శైలి నిప్పు తొక్కి కాలిన కోతి లాగా ఉందని, రెచ్చగొట్టే రాజకీయాలు చేస్తూ ప్రజలను భయభ్రాంతులకు గురి చేస్తున్నారని విమర్శించారు. మాకు ఓటేయకపోతే ఇళ్లు, రేషన్ కార్డులు, పింఛన్లు రావు అంటూ బెదిరింపులకు పాల్పడటం ప్రజాస్వామ్యానికి విరుద్ధమని అన్నారు. సింగరేణి నిధులతో కోట్ల రూపాయలు తీసుకొచ్చి చెన్నూరు గ్రామాన్ని అభివృద్ధి చేశానని అన్నారు. నిరుపేదలు వైద్య సహాయం కొరకు ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి లక్షల రూపాయలు ఇచ్చామని చెప్పారు. బెదిరింపులకు రాజకీయాలకు తలవంచని గ్రామం చెన్నూరు అని గుర్తు చేశారు. చెన్నూరు నుండి రంగాపురం, చెన్నూరు నుండి ఎర్రబోయినపల్లి రోడ్లకు కోట్ల రూపాయలు నిధులతో అభివృద్ధి చేశానని చెప్పారు. ప్రజా సేవకుడు అనేవాడు బెదిరింపులకు పాల్పడడు అని అన్నారు. ఇది ప్రజా ప్రభుత్వమేనా అని ప్రశ్నించారు. బిఆర్ఎస్ ప్రభుత్వములో నిరుపేదలకు 100 ఇళ్లు మంజూరు చేయగా వాటిని రద్దు చేసి ప్రజలను ఇబ్బందులకు గురిచేసారని, నిరుపేదలు ఏం పాపం చేశారని ప్రశ్నించారు. కోర్టులో న్యాయం జరుగుతుందని మీ అందరికీ ఇల్లు తెప్పించే బాధ్యత నాదే అని హామీ ఇచ్చారు. రానున్న మన ప్రభుత్వంలో చెన్నూరును మండల కేంద్రంగా తీర్చిదిద్దామని హామీ ఇచ్చారు.తాము అధికారంలో ఉన్న సమయంలో పార్టీలకు అతీతంగా సంక్షేమ పథకాలను అందరికీ అందించామని, కల్యాణలక్ష్మి పథకంతో పాటు చీరలను కూడా ఇచ్చామని తెలిపారు. కల్లూరు మండలంలో రోడ్ల అభివృద్ధి, చెన్నూరు గ్రామ అభివృద్ధి కోసం సింగరేణి నిధులను వినియోగించిన ఘనత తమ ప్రభుత్వానిదేనని చెప్పారు.చెన్నూరు గ్రామ సమగ్ర అభివృద్ధి లక్ష్యంగా వివాద రహితుడైన జినుగు శ్రీనివాసరావును సీపీఎం మద్దతుతో బరిలో నిలబెట్టినట్లు తెలిపారు. గ్రామ భవిష్యత్తు కోసం బాల్ గుర్తుపై ఓటు వేసి శ్రీనివాసరావును అఖండ మెజారిటీతో గెలిపించాలని సండ్ర వెంకట వీరయ్య ప్రజలను కోరారు.

# రెండో విడత గెలిచిన సర్పంచ్ అభ్యర్థులకు శుభాకాంక్షలు

**• జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్**



**ఖమ్మం ప్రతినిధి, డిసెంబర్ 15 (పిసిడబ్ల్యూ న్యూస్) :** ఖమ్మం జిల్లాలో రెండో విడత గ్రామపంచాయతీ ఎన్నికల్లో సర్పంచులుగా విజయం సాధించిన వారికి జిల్లా కాంగ్రెస్ కమిటీ తరఫున జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్ సోమవారం ఒక ప్రకటనలో శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... కాంగ్రెస్ సర్పంచ్ అభ్యర్థులు విజయం సాధించడంలో కృషిచేసిన కాంగ్రెస్ నాయకులకు, కార్యకర్తలకు అభినందనలు తెలియజేశారు. 42శాతం బీసీ రిజర్వేషన్లు అధికారికంగా వచ్చిన తర్వాతే ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికలు నిర్వహించాలని రాజ్యసభ సభ్యుడు ఆర్. కృష్ణయ్య చెప్పడం ఒక విధంగా రాష్ట్రంలో మోసం చేయడమే నన్నారు. బిజెపి ఎంపీ (రాజ్యసభ) అయిన ఆర్. కృష్ణయ్య బీసీలపై ప్రేమ ఉంటే రాష్ట్ర అసెంబ్లీలో ఆమోదించి గవర్నర్ కి పంపిన బిల్లు రాష్ట్రపతి వద్ద ఉన్నది బీజేపీకి బీసీల పైన చిత్తశుద్ధి ఉంటే వెంటనే బిల్లు పాస్ చేయించాలి. చేయవలసిన పని చేయకుండా కేవలం ఎన్నికలు వద్దు అనడం. ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి చేస్తున్న కృషిని శంకించడమే. కాంగ్రెస్ ప్రభుత్వం 42శాతం బీసీ రిజర్వేషన్ విషయంలో క్లారిటీగా ఉంది. ఇప్పటివరకు జిల్లాలో జరిగిన గ్రామపంచాయతీ సర్పంచ్ ఎన్నికల్లో పార్టీ పరంగా 42శాతం రిజర్వేషన్లు ఇవ్వడం జరిగింది. అంతే కాకుండా మూడో దశ పంచాయతీ ఎన్నికల్లో కూడా కాంగ్రెస్ అభ్యర్థుల అత్యధిక పంచాయతీలు సాధించేలా కృషి చేయాలని కోరారు.

# గెలిపించండి అభివృద్ధి చేసి చూపిస్తా...

**• అందుబాటులో ఉండి ప్రజలను ఆదుకుంటా... • బ్యాట్ గుర్తుపై ఓటు వేసి గెలిపించండి • కాంగ్రెస్ సర్పంచ్ అభ్యర్థి బండి వీరబాబు**



**కల్లూరు, డిసెంబర్ 15 (పిసిడబ్ల్యూ న్యూస్) :**మర్లపాడు గ్రామపంచాయతీ సర్పంచ్ అభ్యర్థిగా గెలిపిస్తే గ్రామాని అభివృద్ధి చేస్తానని బండి వీరబాబు అన్నారు. సోమవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ రెవిన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి,సత్తుపల్లి శాసనసభ్యులు డాక్టర్ మట్ట రాఘమై దయానంద్, కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ ఆదేశాలు ఆశీస్సులు వారి దయతో కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీ చేస్తున్నానని అన్నారు. మండలంలో మర్లపాడు గ్రామపంచాయతీ కాంగ్రెస్ సర్పంచ్ అభ్యర్థిగా పోటీలో ఉన్నానని బ్యాట్ గుర్తుపై ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని గ్రామ ప్రజలను కోరారు. సర్పంచ్ అభ్యర్థిగా గెలిపిస్తే ప్రజలకు అందుబాటులో ఉండి సేవ చేసుకుంటానని అన్నారు. గ్రామంలో ప్రజలందరికీ ఇందిరమ్మ గృహాలను, సిసి రోడ్లు మిగిలిన పనులు అన్నిటిని ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ సహకారంతో అభివృద్ధికి కృషి చేస్తానని తనవంతుగా బాధ్యతగా శక్తివంచన లేకుండా ఎటువంటి తారతమ్య భేదాలకు తావివ్వకుండా పని చేస్తానని అన్నారు. ఈ సందర్భంగా గ్రామంలో ప్రతి ఇంటింట ప్రచారం చేపట్టారు. సర్పంచ్ అభ్యర్థిగా గెలిపిస్తే మన పార్టీ అధికారంలో ఉంది గనుక అభివృద్ధి చేసి చూపిస్తానని అన్నారు. ఎమ్మెల్యే, ముగ్గురు మంత్రుల సహకారంతో గ్రామాన్ని అభివృద్ధిలోకి తీసుకొని రావడం కోసం శక్తివంచన లేకుండా కృషి చేస్తానన్నారు. మర్లపాడు నుండి వెన్నవల్లికి బిటి రోడ్డు కోసం కృషి చేస్తానని, డబల్ బెడ్ రూమ్ ఇల్లలో పూర్తిగా సిసి రోడ్లు ఏర్పాటు చేస్తానని, డ్రైనేజీ వ్యవస్థను పునరుద్ధిస్తానని, పంట పొలాలకు వెళ్లే రోడ్లకు గ్రావెల్ నిర్మాణం చేపడతానని పలు హామీలు ఇచ్చారు. గ్రామంలో ప్రతి పేదవారిని ఆదుకునేందుకు నా సాయి శక్తుల కృషి చేశానని అన్నారు. ఇప్పటివరకు ప్రభుత్వం ద్వారా ఇచ్చిన సంక్షేమ పథకాలు అందరికీ అందేలా కృషి చేశానని తెలిపారు. ఈ నెల 17న ఎన్నికలలో కాంగ్రెస్ సర్పంచ్ అభ్యర్థిగా, నాతోపాటు 10 మంది వార్డు సభ్యులను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని, అందరికీ అందుబాటులో ఉండి సేవ చేస్తానని గ్రామ ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

# సిఐటియు ఆలిండియా మహాసభలను జయప్రదం చేయండి

**• సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కళ్యాణం వెంకటేశ్వరరావు**



**ఖమ్మం ప్రతినిధి, డిసెంబర్ 15 (పిసిడబ్ల్యూ న్యూస్) :** ఈ నెల 31 నుండి జనవరి 4 వరకు వైజాగ్ లో జరిగే సీఐటీయూ ఆల్ ఇండియా మహాసభలను జయప్రదం చేయాలని సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి కళ్యాణం వెంకటేశ్వరరావు కోరారు. స్థానిక సాయిలీల కోల్డ్ స్టోరేజ్ వద్ద మహాసభల సూచికగా సంఘం ఆలిండియా కమిటీ పిలుపు మేరకు మిర్చిశాఖ ఎగుమతి హమాలీ యూనియన్ సోమవారం ఆధ్వర్యంలో సంఘం జెండా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... కార్మికుల పక్షాన నిలబడి పోరాటాలు చేసి సమస్యలను పరిష్కరించగలిగేది సీఐటీయూ మాత్రమేనని అన్నారు. కేంద్ర ప్రభుత్వం కోడ్ లను తీసుకువచ్చి కార్మికుల సంక్షేమాన్ని విస్మరిస్తుందని ఆరోపించారు. దీనిని రద్దు చేసేందుకు మహాసభల్లో చర్చించి భవిష్యత్ కార్యాచరణ రూపొందించనున్నట్లు తెలిపారు. మహాసభల విజయవంతానికి కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా నాయకులు భూక్య శ్రీనివాస్, బండారు యాకయ్య, త్రీటౌన్ సిఐటియు, కన్వీనర్ యర్రా మల్లికార్జున్, మిర్చి కోల్డ్ ఎగుమతి శాఖ హమాలీ నాయకులు హెచ్ పీరయ్య, హెచ్ వెంకటేశ్వర్లు, రామకృష్ణ, వీరస్వామి, నూకల నాగేశ్వరరావు, స్వామి భూక్యా సుభద్ర, సైదమ్మ హెచ్ లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.



# 63 క్రిటికల్ పోలింగ్ కేంద్రాలలో అదనపు పోలీసు బలగాలు

**- మూడో విడత ఎన్నికలు సైతం ప్రశాంతంగా జరిగేలా కట్టుదిట్టమైన భద్రత**

**- 3 స్పెషల్ స్ట్రైకింగ్ ఫోర్స్, 78 రూట్ మొబైల్ పార్టీలు, 15 ఎఫ్ఎస్టీ బృందాలు, 30 ఎస్ఎస్టీ బృందాలు**

**- సెక్షన్ 163 యాక్ట్ అమల్లో ఉంది: పోలీస్ కమిషనర్ సునీల్ దత్**



**ఖమ్మం ప్రతినిధి, డిసెంబర్ 15 (పిసిడబ్ల్యూ న్యూస్) :** మూడో విడత గ్రామ పంచాయతీ ఎన్నికల్లో 63 క్రిటికల్ పోలింగ్ కేంద్రాలను గుర్తించి అదనపు పోలీసు బలగాలను మోహరించినట్లు పోలీస్ కమిషనర్ సునీల్ తెలిపారు. మూడో విడత పోలింగ్ లో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా, ప్రశాంత వాతావరణంలో పోలింగ్, ఓట్ల లెక్కింపు సజావుగా జరిగేలా పటిష్ఠ బందోబస్తు ఏర్పాటుచేసినట్లు సిపి తెలిపారు. సమస్యాత్మక గ్రామాలపై ప్రత్యేక నిఘా పెట్టామని, మద్యం, డబ్బులు, కానుకల పంపిణీపై ప్రత్యేక బృందాలు దృష్టి సారించాయన్నారు. పౌరులు సమన్వయం పాటించి నిర్భయంగా, నిష్పక్షపాతంగా ఓటు హక్కును వినియోగించుకునేలా గ్రామాల్లో అవగాహన కార్యక్రమాలు నిర్వహించామని చెప్పారు. ఎన్నికలకు ఎక్కడైనా విఘాతం కలిగిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని అన్నారు. పోలింగ్ మొదలు ఓట్ల లెక్కింపు పూర్తి అయ్యేంత వరకు కట్టుదిట్టమైన భద్రత ఉంటుందని, ఆరు మండలాలకు ఎనిమిది మంది ఏసీపీలు, 20 సిఐలు, 87 మంది ఎస్సైలు, 17 వందల మంది సిబ్బందికి బందోబస్తు విధులు కేటాయించారని తెలిపారు. పోలింగ్ కేంద్రాల వద్ద ప్రత్యేక పహారా, నిఘా బృందాలు,3 స్పెషల్ స్ట్రైకింగ్ ఫోర్స్, 78 రూట్ మొబైల్ పార్టీలు, 15 ఎఫ్ఎస్టీ బృందాలు, 30 ఎస్ఎస్టీ బృందాలతో కట్టుదిట్టమైన భద్రత చర్యలు చేపడుతున్నాయని, సమస్యాత్మక గ్రామాల్లో పోలీస్ బృందాలతో పికెటింగ్ నిర్వహించి అప్రమత్తంగా. ఉన్నామని, ఎక్కడా గొడవలు జరగకుండా పోలీస్ బృందాలతో ఫ్లాగ్మార్చ్ నిర్వహించామని, సమస్యలను సృష్టించే వారిని ముందస్తు బైండోవర్ చేశామని తెలిపారు. ఎన్నికల నిర్వహణకు అధికార యంత్రాంగం అన్ని ఏర్పాట్లతో సిద్ధంగా ఉందని, ఓటర్లు ప్రశాంత వాతావరణంలో స్వేచ్ఛగా ఓటు వేయాలని విజ్ఞప్తి చేశారు. ఓట్ల లెక్కింపు కేంద్రానికి వంద మీటర్ల దూరంలో ఉండాలని అన్నారు. సెక్షన్ 163 బీఎన్ఎస్ఎస్ అమలులో ఉంటుందని, విజయోత్సవ ర్యాలీలు, బాణసంచా, డీజేలకు ఎలాంటి అనుమతిలేదని చెప్పారు.

# సర్పంచ్ గెలుపు బాధ్యతను మరింతగా పెంచింది...

**- గ్రామాన్ని ఆదర్శ గ్రామపంచాయతీగా తీర్చిదిద్దుతాం.**

**- విప్లవోద్యమ నిర్మాణానికై సమిష్టిగా పని చేద్దాం. ప్రజా సమస్యలను పరిష్కరించేందుకు ముందు ఉందాం.**

**- సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ ప్రజాపంథా రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు నంది రామయ్య, ఎగ్లాస్పూర్ గ్రామ సర్పంచ్ కామ్రేడ్ జూపాక మమత.**



**గోదావరిఖని,డిసెంబర్15(పీసీడబ్ల్యూ న్యూస్):** నిన్న జరిగిన రెండో విడత గ్రామపంచాయతీ ఎన్నికల్లో ఎగ్లాస్పూర్ గ్రామపంచాయతీ సర్పంచ్‌గా సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ ప్రజాపంథా అభ్యర్థి కామ్రేడ్ జూపాక మమత 132 ఓట్ల మెజారిటీతో విజయం సాధించడం పట్ల సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ ప్రజాపంథా కరీంనగర్ ఉమ్మడి జిల్లా కమిటీ గ్రామ ప్రజలకు విప్లవ అభినందనలు తెలుపుతున్నది. ఈ సందర్భంగా గ్రామంలో ఏర్పాటు చేసిన సమావేశంలో సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు నంది రామయ్య ఎగ్లాస్పూర్ గ్రామ పంచాయతీ సర్పంచ్ జూపాక మమత, ఉమ్మడి జిల్లా కార్యదర్శి జూపాక శ్రీనివాస్ మాట్లాడుతూలి ఎన్నో ప్రలోభాలను తట్టుకొని నీతిగా నిజాయితీగా విప్లవ పార్టీ అభ్యర్థి జూపాక మమతను గెలిపించి గ్రామ ప్రజలు మరింత బాధ్యతను పెంచడం జరిగింది. గతంలో కూడా ఈ గ్రామంలో పార్టీ అభ్యర్థులను గెలిపించిన చరిత్ర కూడా ఏగ్లాస్పూర్ గ్రామానికి ఉన్నది. గ్రామ సమస్యల పరిష్కారానికి నిరంతరం అందుబాటులో ఉంటూ ప్రజలను విప్లవోద్యమం వైపు నడిపించేందుకు, విప్లవోద్యమ నిర్మాణాన్ని మరింతగా బలోపేతం చేసేందుకు ఈ గెలుపును ఉపయోగిస్తామని, అంతర్గాం మండలంలో ఆదర్శ గ్రామపంచాయతీగా తీర్చిదిద్దేందుకు గ్రామ ప్రజలంతా ఐక్యంగా ఉండి ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. ఇంకా ఈ సమావేశంలో సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ ప్రజాపంథా కరీంనగర్ ఉమ్మడి జిల్లా సహాయ కార్యదర్శి గుజ్జుల సత్యనారాయణ రెడ్డి పెద్దపల్లి డివిజన్ కార్యదర్శి తోకల రమేష్ అంతర్గాం మండల కార్యదర్శి గుమ్మడి వెంకన్న, జిల్లా కమిటీ సభ్యులు ఆడేపు శంకర్, గొల్లపల్లి చంద్రయ్య,PYL రాష్ట్ర సహాయ కార్యదర్శి భూషణవేణి కృష్ణ, డివిజన్ నాయకులు తీగుట్ల రాములు తదితరులు పాల్గొన్నారు.

# చైర్మన్ ముువ్వాను కలిసిన కాంగ్రెస్ పార్టీ నూతన సర్పంచ్



**సత్తుపల్లి, డిసెంబర్ 15 (పిసిడబ్ల్యూ న్యూస్) :**జమీందారు బంజర గ్రామ సర్పంచ్ గా గెలిచి తెలంగాణ రాష్ట్ర ఇరిగేషన్ డెవలప్మెంట్ చైర్మన్ మువ్వా విజయ్ బాబును సోమవారం తన క్యాంపు కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. జమీందార్ బంజర్ కాంగ్రెస్ పార్టీ నూతన సర్పంచ్ ఈశ్వర ప్రగడ నాగ భూషణం, అకినేపల్లి వార్డ్ నెంబర్ ఆళ్ళ పందు చౌదరిను చైర్మన్ మువ్వా విజయ్ బాబు శాలువలతో సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు. కష్టపడి పనిచేసి గ్రామాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో దమ్మపేట మండల కాంగ్రెస్ నాయకులు శైల నర్సి, దమ్మపేట ఐఎన్టియుసి అధ్యక్షులు రొయ్యల కుమార్, ఉపాధ్యక్షులు చింతల చెరువు వెంకటేశ్వర రావు, మందలపల్లి కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షులు ఆకుల కృష్ణ రావు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, పొంగులేటి, మువ్వా, జారే అభిమానులు పాల్గొన్నారు.

# ఏనుగు రాములు మరణం బాధాకరం

**- ఖమ్మం నగర కాంగ్రెస్ అధ్యక్షులు నాగండ్ల దీపక్ చౌదరి**





**ఖమ్మం ప్రతినిధి, డిసెంబర్ 15 (పిసిడబ్ల్యూ న్యూస్) :** ఏనుగు రాములు మరణం బాధాకరమని ఖమ్మం నగర కాంగ్రెస్ అధ్యక్షులు నాగండ్ల దీపక్ చౌదరి అన్నారు. ఖమ్మం నగరంలోని నాలుగవ తరగతి ఉద్యోగులకాలనీ (కరుణగిరి) ప్రాంతంలో నివాసముంటున్న ఏనుగు మహేష్ తండ్రి ఏనుగు రాములు అనారోగ్యంతో ఆదివారం ఉదయం మరణించారు. మరణవార్త తెలిసిన ఖమ్మం నగర కాంగ్రెస్ అధ్యక్షులు నాగండ్ల దీపక్ చౌదరి సోమవారం వారి ఇంటి వద్దకు వెళ్లి ఇంటి పెద్దదిక్కును కోల్పోయి శోకసముద్రంలో ఉన్న ఆ కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చారు. రాములు మరణవార్త చాలా బాధాకరమని తీవ్ర దిగ్భ్రాంతిని వ్యక్తం చేశారు. కుటుంబ సభ్యులకు మనోధైర్యాన్ని కలిపిస్తూ మృతుని పార్థీవ దేహంపై పుష్పగుచ్ఛం ఉంచి నివాళులర్పించారు. నివాళులర్పించిన వారిలో ఐ.ఎన్.టి.యు.సి ఆటో యూనియన్ పార్లమెంటరీ అధ్యక్షులు పాల్వంచ కృష్ణ, నగర ప్రధాన కార్యదర్శి కొంగరి సంఘయ్య, ఏనుగు మహేష్ కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలియచేసారు.

# బిఆర్ఎస్ నుండి కాంగ్రెస్ పార్టీలో చేరిక

**కాంగ్రెస్ పార్టీ పథకాలే ప్రజలను ఆకర్షిస్తున్నాయి.**

**టీజీ ఐడిసి చైర్మన్ మువ్వ విజయ్ బాబు**









**సత్తుపల్లి, డిసెంబర్ 15 (పిసిడబ్ల్యూ న్యూస్) :** పెనుబల్లి మండలంలో కొత్త లంకపల్లి గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ నాయకులను తెలంగాణ రాష్ట్ర ఇరిగేషన్ డెవలప్మెంట్ చైర్మన్ మువ్వ విజయబాబు కాంగ్రెస్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. చేరారు. ఈ సందర్భంగా చైర్మన్ మువ్వ విజయ్ బాబు మాట్లాడుతూ... కాంగ్రెస్ పార్టీ నిర్వహిస్తున్న సంక్షేమ పథకాలకు అభివృద్ధి పనులకు ఆకర్షితులయి కాంగ్రెస్ పార్టీ లోకి చేరుతున్నారని అన్నారు. కొత్త లంకపల్లి నాయకులు ఈ సందర్భంగా చైర్మన్ కు మెమొంటోను అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, పొంగులేటి, మువ్వా అభిమానులు పాల్గొనడం జరిగినది.

# జర్నలిస్టులందరికీ ఇళ్ల స్థలాలు ఇవ్వాలి

**- ఖమ్మం జర్నలిస్టులకు కేటాయించిన 23.02 ఎకరాల భూమిని తక్షణం అప్పగించాలి**

**- నిర్లక్ష్యం కొనసాగితే ఖమ్మం నుంచే రాష్ట్ర వ్యాప్త పోరాటం**

**- సమస్యల సాధనకోసం ఐక్య ఉద్యమ కార్యాచరణకు సిద్ధం**

**- టీడబ్ల్యూజేఎఫ్ ఖమ్మం జిల్లా తృతీయ మహాసభలో రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు మామిడి సోమయ్య**

**- టిడబ్ల్యూజేఎఫ్ ఖమ్మం జిల్లా నూతన అధ్యక్షులుగా టి. సంతోష్ చక్రవర్తి ఎన్నిక**







**ఖమ్మం ప్రతినిధి, డిసెంబర్ 15 (పిసిడబ్ల్యూ న్యూస్) :** తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా అర్హత కలిగిన వర్కింగ్ జర్నలిస్టులందరికి అక్రిడిటేషన్ కార్డులు, ఇండ్ల స్థలాలు వెంటనే ఇవ్వాలని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు, రాష్ట్ర కన్వీనర్ మామిడి సోమయ్య డిమాండ్ చేశారు. ఇళ్ల స్థలాల సాధన కోసం ప్రభుత్వంతో రాజ్యాంగబద్ధంగా పోరాడుతామని, అందుకు జర్నలిస్టులంతా ఐక్య కార్యాచరణకు కలిసి రావాలని విజ్ఞప్తి చేశారు. టీడబ్ల్యూజేఎఫ్ ఎప్పటికీ జర్నలిస్టుల పక్షానే నిలుస్తుందనీ, పాలకుల పక్షం కాదని ఆయన స్పష్టం చేశారు. జర్నలిస్టుల సంక్షేమం, రక్షణే ధ్యేయంగా సమస్యలపై పోరాడుతుందని పేర్కొన్నారు.ఖమ్మం నగరంలోని సిటీ సెంట్రల్ కన్వెన్షన్ ఫంక్షన్ హాల్లో నిర్వహించిన టీడబ్ల్యూజేఎఫ్ ఖమ్మం జిల్లా తృతీయ మహాసభ ఆదివారం ఘనంగా జరిగింది. జిల్లా అడ్హాక్ కమిటీ కన్వీనర్ టి. సంతోష్ చక్రవర్తి అధ్యక్షతన జరిగిన ఈ మహాసభలో మామిడి సోమయ్య ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. జిల్లా సంఘం బాధ్యులు, సభ్యులు సంఘ నియమ నిబంధనలకు లోబడి బాధ్యతాయుతంగా వ్యవహరించాలని, స్థానిక జర్నలిస్టుల సమస్యలపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. వృత్తిలో నైపుణ్యత, పనిలో పట్టుదల, క్రమశిక్షణతో కర్తవ్యాలు నిర్వర్తించడం ద్వారా సంఘ ప్రతిష్టను మరింత పెంచాలని ఆయన కోరారు. సంఘాన్ని దెబ్బతీసేలా ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తూ తప్పులు చేసే వారిపై క్రమశిక్షణ చర్యలు తప్పవని హెచ్చరించారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండేళ్లు గడిచినా జర్నలిస్టుల సమస్యలు పరిష్కారమవ్వకపోవడం పట్ల ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. జిల్లా, మండల కేంద్రాల్లో పనిచేస్తున్న జర్నలిస్టులపై కుటుంబ పోషణ భారంగా మారుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. గత టీఆర్ఎస్, బీఆర్ఎస్ ప్రభుత్వాలు జర్నలిస్టుల సమస్యలను నిర్లక్ష్యం చేశాయని, అదే బాటలో ప్రస్తుత ప్రభుత్వం నడుస్తోందని విమర్శించారు. జర్నలిస్టుల ఇండ్ల స్థలాలు తదితర సమస్యల పరిష్కారంలో జాప్యం కొనసాగితే రాష్ట్రవ్యాప్తంగా 'పాత్రికేయుల పోరు యాత్ర' చేపట్టక తప్పదని హెచ్చరించారు. టీడబ్ల్యూజేఎఫ్ ఏ రాజకీయ పార్టీకి, ఏ ఒక్క మీడియా సంస్థకు అనుబంధం కాదని, జర్నలిస్టులందరికీ చెందిన సంఘమని పునరుద్ఘాటించారు. భయపడకుండా ధైర్యంగా సమిష్టిగా ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. ఈ మహాసభలో ఇండియన్ ఫెడరేషన్ ఆఫ్ వర్కింగ్ (ఐఎఫ్‌డబ్ల్యూజే) కార్యదర్శి పులిపలుపుల ఆనందం, టీడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర కో-కన్వీనర్లు వల్లాల జగన్, తన్నీరు శ్రీనివాస్, కుడితాడు బాపురావు, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు వి.రాజేందర్, పాల్వాయి జానయ్య తదితరులు ప్రసంగించారు. ఖమ్మం జిల్లా ఫెడరేషన్ నాయకులు నానబాల రామకృష్ణ, అర్వపల్లి నగేష్, అంతోటి శ్రీనివాస్, వందనపు సామ్రాట్, లీగల్ అడ్వయిజర్ పసుపులేటి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

**టీడబ్ల్యూజేఎఫ్ ఖమ్మం జిల్లా నూతన కమిటీ ఎన్నిక :** ఖమ్మంలో జరిగిన తృతీయ మహాసభలో టీడబ్ల్యూజేఎఫ్ ఖమ్మం జిల్లా నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. టీడబ్ల్యూజేఎఫ్ ఖమ్మం జిల్లా అధ్యక్షులుగా టి. సంతోష్ చక్రవర్తి, కార్యదర్శిగా నానబాల రామకృష్ణ, కోశాధికారిగా అర్వపల్లి నగేష్, ఉపాధ్యక్షులుగా అంతోటి శ్రీనివాస్, మందడపు మనోహర్, వేల్పుల నాగేశ్వరరావు, సంయుక్త కార్యదర్శులుగా కొదుమూరి భద్రయ్య, కుంభం రవి కుమార్ లు ఎన్నికయ్యారు. అలాగే జిల్లా కార్యవర్గ సభ్యులుగా అమరబోయిన ఉపేందర్, కాసోజు శ్రీధర్, కప్పల మధు, కందబోయిన నాగకృష్ణ, వేములకొండ రమేష్, మల్లెల శిల్ప, నైని స్వాతి తదితరులు ఎన్నికయ్యారు. తెలంగాణ బ్రాడ్‌కాస్ట్ జర్నలిస్ట్స్ అసోసియేషన్ (టీబీజేఏ) జిల్లా అధ్యక్షుడిగా వందనపు సామ్రాట్ గుప్తా ఎన్నికయ్యారు.

**టీడబ్ల్యూజేఎఫ్ జిల్లా మహాసభ తీర్మానాలు :** తెలంగాణ ప్రభుత్వం రైతులకు ఇస్తున్న పరిహారం మాదిరిగానే, మృతి చెందిన ప్రతి జర్నలిస్టుకు రూ. 10 లక్షల ఎక్స్‌గ్రేషియా ప్రకటించి తక్షణమే అమలుచేయాలి. జాప్యం లేకుండా ఖమ్మం జర్నలిస్టులకు కేటాయించిన 23.02 ఇండ్ల స్థలాన్ని అప్పగించాలని, అక్రిడిటేషన్ కార్డులు, హెల్త్ కార్డులు, జర్నలిస్టుల పిల్లలకు సాధారణ ప్రైవేట్ పాఠశాలల నుంచి ఇంటర్నేషనల్ పాఠశాలల వరకు ఉచిత విద్యా సదుపాయం కల్పించాలని కోరుతూ మహాసభ ఏకగ్రీవంగా తీర్మానించింది. మూతపడిన ఇండిపెండెంట్ జర్నలిస్టుల సైట్‌ను వెంటనే తెరిపించి, గతంలో అర్హత పొందిన లిస్టులో ఉన్న జర్నలిస్టులందరికీ బేషరతుగా అక్రిడిటేషన్ కార్డులు మంజూరు చేయడంతో పాటు, ప్రైవేట్ హాస్పిటల్స్‌లో హెల్త్ కార్డులు పూర్తిస్థాయిలో పనిచేసేలా చర్యలు తీసుకోవాలని, జర్నలిస్టుల ఉద్యోగ భద్రత, భౌతిక భద్రతకు ప్రత్యేక రక్షణ చట్టం తీసుకురావాలని డిమాండ్ చేసింది. అలాగే రిటైర్డ్ జర్నలిస్టులకు పెన్షన్ పథకాన్ని ప్రవేశపెట్టి అమలు చేయాలని, అపరిష్కృతంగా ఉన్న ఇండ్లస్థలాల సమస్యను తక్షణమే పరిష్కరించి ప్రభుత్వంతో సత్వర చర్చలు చేపట్టాలని, జర్నలిస్టులకు న్యాయ రక్షణ సెల్ ఏర్పాటు చేయాలని, అన్ని కమిటీలలో మహిళా జర్నలిస్టులకు తగిన ప్రాతినిధ్యం కల్పించడంతో పాటు విధి నిర్వహణలో ఉన్న మహిళా జర్నలిస్టులు రాత్రి వేళ ఇంటికి చేరుకునే సమయంలో రవాణా భద్రతను ప్రభుత్వం తప్పనిసరిగా కల్పించాలని ఈ మహాసభ గట్టిగా డిమాండ్ చేసింది.

---

## సైబర్ మోసాల పట్ల అప్రమత్తంగా ఉండాలి: పోలీస్ కమిషనర్ సునీల్ దత్



**ఖమ్మం ప్రతినిధి, డిసెంబర్ 15 (పిసిడబ్ల్యూ న్యూస్) :** ఆకర్షణీయమైన ప్రకటనలతో సైబర్ నేరగాళ్లు చేస్తున్న మోసాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని పోలీస్ కమిషనర్ సునీల్ దత్ సూచించారు. తెలంగాణ సైబర్ సెక్యూరిటీ బ్యూరో ఆధ్వర్యంలో ప్రారంభమైన "ఫ్రాడ్ కా ఫుల్ స్టాప్" పేరుతో నిర్వహిస్తున్న సైబర్ క్రైమ్ అవగాహన కార్యక్రమంలో భాగంగా సైబర్ నేరాలపై రూపొందించిన అవగాహన పోస్టర్లను పోలీస్ కమిషనర్ కార్యాలయంలో పోలీస్ కమిషనర్ సోమవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ... పోస్టర్ల ద్వారా జిల్లా వ్యాప్తంగా విస్తృత ప్రచారం చేస్తున్నట్లు తెలిపారు. ఇప్పటికే ఆటోల ద్వారా మైక్ ల ద్వారా మాల్స్, రైల్వే స్టేషన్స్ బస్టాండ్, రద్దీ ప్రాంతాలలో సైబర్ నేరాలపై ప్రచారం చేస్తున్నట్లు తెలిపారు. ప్రజలకు అర్థమయ్యేలా రూపొందించిన సైబర్ నేరాల పోస్టర్లను అన్ని రద్దీ ప్రాంతాలలో అందుబాటులో ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రధానంగా డిజిటల్ అరెస్ట్ పేరుతో జరుగుతున్న మోసాల పట్ల మరింత జాగ్రత్తలు పాటించాలని తెలిపారు. అదేవిదంగా నకిలీ ఆన్లైన్ ట్రేడింగ్ యాప్లు, వెబ్ సైట్లు రూపొందించి, తక్కువ పెట్టుబడితో అధిక లాభాలు వస్తాయని, వాట్సాప్, టెలిగ్రామ్, ఫేస్బుక్, ఇమెయిల్ ద్వారా లింక్ పంపుతూ.. మోసపూరిత వాగ్దానాలతో చేసి డబ్బు బదిలీ చేయించుకుని మోసం చేశారని, పోలీస్ స్టేషన్లకు ఫిర్యాదులు వస్తున్నాయని, అలాంటి మోసపురిత ఆఫర్లను నమ్మవద్దని విజ్ఞప్తి చేశారు. మోసగాళ్లు పెద్ద కంపెనీ ఐపిఓ వచ్చిందని నమ్మదగిన ప్రకటనలు, నకిలీ వెబ్ సైట్ లు సృష్టిస్తారు. ఆ లింక్ లేదా ఫారమ్ ద్వారా బ్యాంక్ అకౌంట్ వివరాలు, ఆధార్, పాన్ లేదా యుపిఐ ద్వారా చెల్లింపులు చేయమని చెబుతారు. డబ్బు బదిలీ చేసిన తర్వాత మోసగాళ్లు వెబ్ సైట్ మూసేసి మాయం అవుతారు. కొన్నిసార్లు నకిలీ షేర్ సర్టిఫికేట్లు లేదా రసీదులు కూడా పంపి మోసం చేస్తారన్నారు.సోషల్ మీడియా, వ్యక్తిగత మెసేజ్ ల ద్వారా వచ్చిన ఐపిఓ ఆఫర్లను నమ్మవద్దని, ఎవరైనా ముందుగా "అడ్వాన్స్ పేమెంట్" లేదా "రిజిస్ట్రేషన్ ఫీజు" అడిగితే డబ్బు పంపవద్దని సూచించారు. తక్కువ పెట్టుబడితో లాభాలు వస్తాయని సోషల్ మీడియా, యూట్యూబ్ వీడియోలు, వాట్సాప్ గ్రూపులు లేదా టెలిగ్రామ్ ఛానెల్ ల ద్వారా "రోజుకు వేలల్లో లాభం", "100శాతం రిటర్న్" అంటూ ప్రకటనలు చేస్తారు. మొదట యాప్ లేదా వెబ్ సైట్లో రిజిస్టర్ చేయమని చెబుతారని, చిన్న మొత్తంలో పెట్టుబడి పెట్టగానే కొంత లాభం చూపించి నమ్మకం కలిగిస్తారని అన్నారు. ఆ తరువాత పెద్ద పెట్టుబడి పెట్టమని ప్రోత్సహిస్తారు. విత్ డ్రా చేయాలంటే "ట్యాక్స్", "సర్వీస్ చార్జ్" పేరుతో డబ్బు అడుగుతారు. చివరికి వెబ్ సైట్ లేదా యాప్ యాక్సెస్ నిలిపివేసి, డబ్బుతో మాయమవుతారని అన్నారు. ఎవరైనా వీడియో కాల్, వాట్సాప్ లేదా మెసేజ్ ద్వారా పెట్టుబడి పెట్టమని ఒత్తిడి చేస్తే వెంటనే కాల్ కట్ చేసి పిర్యాదు చేయాలని అన్నారు.

## ప్రతి బిడ్డ ఒక వజ్రంలా మెరవాలి

**పొరపాట్లు జరిగితే బాధపడకుండా దాని నుండి నేర్చుకొని మరింత బలంగా ఎదగాలి**

**బాలికలకు లైంగిక పునరుత్పత్తి, ఆరోగ్య హక్కులు అనే అంశం మీద శిక్షణా కార్యక్రమం**

**భరోసా ఎస్ఐ షాహినా**





**ఖమ్మం ప్రతినిధి, డిసెంబర్ 15 (పిసిడబ్ల్యూ న్యూస్) :** ప్రతి ఆడపిల్ల చక్కగా చదువుకొని లక్ష్యాన్ని సాధించి సమాజాల్లో గుర్తింపు పొంది వజ్రంలా మెరవాలని భరోసా ఎస్సై షాహినా పిలుపునిచ్చారు. స్కోప్ ఆర్డి చిల్డ్రన్ ఆఫ్ ఇండియా ఫౌండేషన్ వారి ఆధ్వర్యంలో స్థానిక శాంతినగర్ నందుగల అల్లూరి శ్రీరామరాజు ప్రభుత్వ కళాశాలనందు సోమవారం బాలికలకు లైంగిక పునరుత్పత్తి, ఆరోగ్య హక్కులు అనే అంశం మీద శిక్షణా కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ఎస్ఐ మాట్లాడుతూ... కిశోర వయసు మన జీవితంలో ఎంతో ముఖ్యమైన దశ. 13 ఏళ్ల నుండి 19 ఏండ్ల మధ్య వయస్సు. ఈ సమయంలోనే మన కలలు, లక్ష్యాలు రూపుదిద్దుకుంటాయి. మీరు బలమైనవారు, ప్రతిభావంతులు, అపారమైన శక్తి మీలో ఉంది. మీపై మీరు నమ్మకం ఉంచితే ఏదైనా సాధించగలరని అన్నారు. సమాజం చెప్పే పరిమితులను భయపడకండి. విద్యను మీ ఆయుధంగా మార్చుకోండి. కష్టాలు వచ్చినప్పుడు వెనక్కి తగ్గకుండా, వాటిని అధిగమిస్తూ ముందుకు సాగండి. ప్రతి అమ్మాయి ఒక వెలుగు దీపంలాంటిది. ఆ వెలుగు మీ జీవితానికే కాదు, సమాజానికీ మార్గదర్శకం అని స్ఫూర్తి నింపారు.కొన్నిసార్లు సమాజం అమ్మాయిలకు కొన్ని పరిమితులు విధిస్తుంది. కానీ ఆ పరిమితులను దాటి ముందుకు వెళ్లే శక్తి మీలో ఉంది. పొరపాట్లు చేస్తే భయపడకండి. వాటినుంచి నేర్చుకుని మరింత బలంగా ఎదగండి. విజయం ఒక్కరోజులో రాదు, కానీ నిరంతర ప్రయత్నం తప్పకుండా ఫలిస్తుంది. మీరు ఎదిగితే కుటుంబం ఎదుగుతుంది, సమాజం ఎదుగుతుంది, దేశం ఎదుగుతుంది అని హితవు పలికారు.బాలికలకు నిరంతరం ఎదురయ్యే సమస్యలను పరిష్కరించడానికి 'షీ టీమ్స్' భరోసా పోలీస్ యంత్రాంగం నిరంతరం అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు.మరో అతిథి డాక్టర్ సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ.. లైంగిక, పునరుత్పత్తి, ఆరోగ్య హక్కులు అంటే ఇది ప్రతి వ్యక్తికి సంబంధించిన, ముఖ్యంగా యువతీ యువకులకు ఎంతో అవసరమైన అంశం అని అన్నారు. లైంగిక, పునరుత్పత్తి ఆరోగ్యం అనేది అవమానపడాల్సిన విషయం కాదు, దాచాల్సిన విషయం కాదు. ఇది మన శరీరానికి, మన భవిష్యత్తుకు, మన గౌరవానికి సంబంధించిన మౌలిక హక్కు. ప్రతి వ్యక్తికి తన శరీరంపై నిర్ణయం తీసుకునే హక్కు ఉంటుంది. దీనినే మనం "బాడిలీ ఆటానమీ" అంటాము. ఇవి మనకు సరైన సమాచారం పొందే హక్కు, నాణ్యమైన ఆరోగ్య సేవలు పొందే హక్కు, సురక్షిత జీవన నిర్ణయాలు తీసుకునే స్వేచ్ఛ, వివక్ష లేకుండా గౌరవంగా జీవించే హక్కును సూచిస్తాయి. పుబర్టీ మార్పులపై అవగాహన, మాసిక ధర్మం గురించి సరైన జ్ఞానం, గర్భధారణ, కుటుంబ నియంత్రణ, లైంగిక వ్యాధుల నివారణ వంటి విషయాలు ఇందులోకి వస్తాయన్నారు. మన సమాజంలో ఇంకా చాలా అపోహలు ఉన్నాయని తెలుపుతూ ముఖ్యంగా అమ్మాయిల ఆరోగ్యంపై మాట్లాడటం ఇప్పటికీ కొన్ని చోట్ల నిషేధంలా భావిస్తారని విచారం వ్యక్తం చేశారు. మాసిక ధర్మం గురించి మాట్లాడితే సిగ్గు, లైంగిక ఆరోగ్యం గురించి అడిగితే తప్పు అన్న భావన ఉంది అని, కానీ ఈ మౌనం వల్లనే అనేక ఆరోగ్య సమస్యలు, మానసిక ఒత్తిడులు, అసురక్షిత పరిస్థితులు ఏర్పడుతున్నాయన్నారు. యువతీ యువకులుగా మనకు సరైన సమాచారం అవసరం. సరైన అవగాహన లేకపోవడం వల్లే చిన్న సమస్యలు పెద్ద సమస్యలుగా మారుతున్నాయన్నారు. శాస్త్రీయమైన, నిజమైన సమాచారాన్ని నమ్మడం చాలా ముఖ్యం అని తెలిపారు. లైంగిక పునరుత్పత్తి, ఆరోగ్య హక్కులు అనేవి కేవలం అమ్మాయిల సమస్యలు మాత్రమే కాదు. ఇది అబ్బాయిలకు కూడా సమానంగా వర్తిస్తుంది. బాధ్యతాయుతమైన ప్రవర్తన, పరస్పర గౌరవం, ఆరోగ్యకరమైన ఆలోచనలు ఇవన్నీ ఒక మంచి సమాజానికి పునాది అన్నారు. విద్యావంతులైన యువతగా మన బాధ్యత ఏమిటి? ముందుగా మనం తెలుసుకోవాలి. తర్వాత ఇతరులకు అవగాహన కల్పించాలి. అపోహలను ప్రశ్నించాలి. ఆరోగ్యంపై మాట్లాడే సంస్కృతి పెంపొందించాలి. ఒకరి నిర్ణయాలను మరొకరు గౌరవించే మనస్తత్వాన్ని పెంచుకోవాలని అన్నారు. ఆరోగ్యంగా జీవించాలంటే, గౌరవంగా బ్రతకాలంటే, ఈ హక్కులపై అవగాహన తప్పనిసరి అని పేర్కొన్నారు. ఏవైనా అనుమానాలు అపోహలు ఉంటే దగ్గర్లో ఉన్న ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించి నివృత్తి చేసుకోవాలని కోరారు. స్కోప్ ఆర్డి చిల్డ్రన్ ఆఫ్ ఇండియా ఫౌండేషన్ కో-ఆర్డినేటర్ కె. సుజాత మాట్లాడుతూ... ప్రస్తుత సామాజిక మాధ్యమాల ప్రభావం పిల్లలపై చాలా ఎక్కువగా ఉందని, ఇది రోజురోజుకీ పెరుగుతుందని, దానిని తగ్గించడానికి బాలలను రక్షించి వారి భవిష్యత్తు నిర్మాణంలో తమ వంతు పాత్ర పోషించడానికి నిత్యం శిక్షణా కార్యక్రమాలు ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. అంతర్జాలంలో పిల్లల లైంగిక దోపిడీ, సమాజంలో అత్యంత తీవ్రమైన బాధాకరమైన సమస్యగా మారిందని, పిల్లల అమాయకత్వాన్ని ఆసరాగా చేసుకుని వారి మీద లైంగిక దోపిడీకి పాల్పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. పిల్లల భద్రత కేవలం చట్టాలదే కాదు మనందరి సామాజిక బాధ్యతగా చూడాలని కోరారు. బాలల సమస్యలు ఏవైనా ఉంటే వెంటనే చైల్డ్ లైన్ 1098 కి ఫోన్ చేసి సహాయం పొందాలని తెలిపారు. స్కోప్ ఆర్డి కో-ఆర్డినేటర్ కె. సుజాత, డిఎం అండ్ హెచ్ఓ శాఖ బాధ్యులు ఖాదర్ బి, హెల్త్ ఎడ్యుకేటర్ సుబ్రహ్మణ్యం, ఏఎస్ఆర్ కళాశాల అధ్యాపకులు మాధవి, నాగమణి, మ్యారి, మదీనా, విద్యార్థులు పాల్గొన్నారు.

## సుబ్బారావుకు నివాళులు అర్పించిన చైర్మన్ మువ్వా



**సత్తుపల్లి, డిసెంబర్ 15 (పిసిడబ్ల్యూ న్యూస్) :** మండల పరిధిలో తాల్లమాడ గ్రామంలో మందలపు సుబ్బారావు ప్రథమ వర్ధంతి సందర్భంగా వారి చిత్రపటానికి సోమవారం తెలంగాణ రాష్ట్ర ఇరిగేషన్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ మువ్వ విజయ్ బాబు ఘన నివాళులు అర్పించినారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, పొంగులేటి , మువ్వా అభిమానులు పాల్గొనడం జరిగినది.

## సమస్యాత్మక గ్రామాలపై ప్రత్యేక దృష్టి

**● స్టేషన్ హౌస్ ఆఫీసర్ డి. హరిత**



**కల్లూరు, డిసెంబర్ 15 (పిసిడబ్ల్యూ న్యూస్) :** మండల పరిధిలోని పలు గ్రామాలపై ఎన్నికలు సందర్భంగా ప్రత్యేక దృష్టి సారించినట్లు ఎస్సై హరిత తెలిపారు. మండల పరిధిలోని చెన్నూరు, చిన్న కోరుకొండి, చంద్రు పట్ల, పెద్ద కోరుకొండి, తాళ్లూరు వెంకటాపురం, ఆయా గ్రామాలు సమస్యాత్మకంగా ఉన్నాయని, ఎన్నికల సమయంలో ఈ గ్రామాలపై ప్రత్యేకదృష్టి సారించి ఎన్నికలు ప్రశాంతంగా జరిగేందుకు ప్రత్యేకమైన అవగాహన కార్యక్రమాలు, ప్రత్యేక సిబ్బందిని ఏర్పాటు చేసామని ఎస్ఐ పేర్కొన్నారు. ఎలాంటి అల్లర్లు, సమస్యలు తలెత్తకుండా ఉండేందుకు పోలీస్ ఆధ్వర్యంలో ప్రత్యేక నిఘా ఏర్పాటుచేసినట్లు ఎస్ఐ పేర్కొన్నారు. ఆయా గ్రామాలలో రౌడీషీటర్లు చెన్నూరు, చంద్రుపట్ల, చిన్న కోరుకొండి, పెద్ద కోరుకొండి, గ్రామాలలో ఉన్న రౌడీషీటర్లను బైండోవర్ పై కల్లూరు మేజిస్ట్రేట్ వద్ద ప్రవేశపెట్టనున్నట్లు తెలిపారు. ఓటర్లు గ్రామస్థాయిలో పంచాయతీ ఎన్నికలు ప్రశాంతమైన వాతావరణంలో జరిగేందుకు సహకరించాలని, లేనిచో అల్లర్లు సృష్టిస్తే క్రిమినల్ కేసులు తప్పవని, ఎలాంటి వారినైనా వదిలేదిలేదని హెచ్చరించారు.

# నైపుణ్యతతోనే విజయాలు సొంతం

**వైఫల్యాల నుంచి పాఠాలు నేర్చుకున్నప్పుడే విజయాలు దరి చేరుతాయి**

**పోలేపల్లి షిరిడి సాయినాథ్ నగర్ భద్రాద్రి కాలనీలోని పీఎం శ్రీ కేంద్రీయ విద్యాలయంలో ఇన్నోవేషన్ అండ్ స్కిల్ సెంటర్ ను ప్రారంభించిన జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి**













**ఖమ్మం ప్రతినిధి, డిసెంబర్ 15 (పిసిడబ్ల్యూ న్యూస్) :** రంగంలో నైపుణ్యతను పెంచుకుంటే జీవితంలో విజయాలు సొంతం అవుతాయని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి తెలిపారు. సోమవారం ఏదులాపురం మున్సిపాలిటీ పోలేపల్లి షిరిడి సాయినాథ్ నగర్ భద్రాద్రి కాలనీలోని పీఎం శ్రీ కేంద్రీయ విద్యాలయంలో ఇన్నోవేషన్ అండ్ స్కిల్ సెంటర్ ను ప్రారంభించి, కేంద్రీయ విద్యాలయ సంఘటన్ ఫౌండేషన్ డే కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ.. దేశవ్యాప్తంగా అత్యున్నత విద్యను ప్రభుత్వ రంగంలో అందించే సంస్థలుగా కేంద్రీయ విద్యాలయాలకు మంచి పేరు ఉందని, కేంద్రీయ విద్యాలయాలలో అడ్మిషన్ల కొరకు కలెక్టర్ గా తనకు అనేక దరఖాస్తులు వస్తాయని, ఈ విద్యాలయంలో చదవాలని బయట మంచి డిమాండ్ ఉందని అన్నారు. కేంద్రీయ విద్యాలయాల్లో చదివేందుకు అవకాశం వచ్చిన ప్రతి విద్యార్థి అదృష్టవంతుడని, చిన్నతనంలో తనకు ఇటువంటి మంచి విద్యాలయాల్లో చదువుకునే అవకాశం లభించలేదని కలెక్టర్ తెలిపారు. మన దగ్గర ఉన్న సదుపాయాలను ఎంత మెరుగ్గా వినియోగించుకుంటామనే దానిపై మన సక్సెస్ ఆధారపడి ఉంటుందని కలెక్టర్ అన్నారు. కేంద్రీయ విద్యాలయంలో చదివే విద్యార్థులు క్రీడలలో, అకడమిక్స్ లో సమాంతరంగా రాణిస్తున్నారని తెలుసుకోవడం చాలా సంతోషంగా ఉందని అన్నారు. దేశంలో మంచి పౌరులుగా విద్యార్థులను తీర్చిదిద్దుతూ వారి సమగ్ర అభివృద్ధికి కేంద్రీయ విద్యాలయాలు దోహద పడుతున్నాయని అన్నారు. జీవితంలో మనం విజయాల వెనుక పరిగెత్తవద్దని, మనకు ఆసక్తి ఉన్న రంగాలలో విశిష్టమైన నైపుణ్యత పెంచుకుంటే విజయాలు వాటంతటవే మనకు వస్తాయని తెలిపారు. సచిన్ టెండూల్కర్, విరాట్ కోహ్లీ వంటి క్రీడాకారులు సైతం ఒకే రోజు గొప్పవారు కాలేదని, రెగ్యులర్ గా ప్రాక్టీస్ చేస్తూ తమ నైపుణ్యతకు పదును పెట్టడం వల్ల అనేక విజయాలు సాధించారని, వారి నుంచి మనం ఆ స్ఫూర్తి నేర్చుకోవాలని కలెక్టర్ తెలిపారు. విద్యార్థులు ఎల్లప్పుడూ ఏ లక్ష్యాన్ని అసాధ్యంగా భావించవద్దని, చిన్నతనంలో తాను కూడా సివిల్ సర్వీసెస్ పెద్ద పెద్ద స్కూల్స్ లో చదివే వారి కోసమేనని భావించానని, రోజులు గడిచే కొద్దీ తాను కూడా ఇతరులతో పోటీ పడవచ్చని భావించి సివిల్స్ పరీక్షలు రాశానని, పలుమార్లు వైఫల్యం చెందినప్పటికీ చేసిన తప్పులను సరిదిద్దుకుంటూ మరోసారి ప్రయత్నించడం వల్ల విజయం సాధించానని కలెక్టర్ తెలిపారు. మనకు ఆసక్తిగల రంగంలో నైపుణ్యత సాధించడంకోసం చాలా కష్టపడాల్సి ఉంటుందని, అదే సమయంలో మనపై నమ్మకం ఎప్పుడు వదలవద్దని, కష్టం, నమ్మకం కలిస్తే ఎంత పెద్ద లక్ష్యమైన సాధ్యం అవుతుందని అన్నారు. నైపుణ్యత పెంపొందించుకోవడం జీవితాంతం కొనసాగించాలని, విజయాలు జీవన ప్రయాణంలో ఒక భాగంగా మాత్రమే పరిగణించాలని కలెక్టర్ తెలిపారు. అంతకుముందు పీఎం శ్రీ కేంద్రీయ పాఠశాల చైర్మన్ అయిన జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి విద్యాలయం ఆవరణలో మొక్కలు నాటారు. కార్యక్రమంలో పిల్లలు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు వీక్షకులను విశేషంగా ఆకట్టుకున్నాయి. అనంతరం జిల్లా కలెక్టర్ విద్యార్థులకు మెరిట్ సర్టిఫికెట్లు, మెమోంటోలు అందజేశారు. ఏదులాపురం మున్సిపల్ కమీషనర్ శ్రీనివాసరెడ్డి, డివైఎస్ఓ సునీల్ రెడ్డి, ప్రిన్సిపాల్ కవీంద్రరాయ్, టీచర్లు నసీరుద్దీన్ బాబా, సిహెచ్. నరేంద్ర కుమార్, అనిల్ భట్, తన్మాయి, ఊర్మిళ, విభాష, మమత, త్రినేత్ర తదితరులు పాల్గొన్నారు.

# రెండో విడత సర్పంచ్ ఎన్నికల్లో బిఆర్ఎస్ విజయకేతనం













**- గెలిచిన వారిని ఘనంగా సన్మానించిన మాజీ ఎమ్మెల్యే కందాల**



**కూసుమంచి, డిసెంబర్ 15 (పిసిడబ్ల్యూ న్యూస్) :** సర్పంచ్ ఎన్నికల్లో టిఆర్ఎస్ విజయకేతనం ఎగరవేసిందని పాలేరు మాజీ ఎమ్మెల్యే కందాల ఉపేందర్ రెడ్డి అన్నారు. ఖమ్మం సాయి గణేష్ నగర్ కందాళ క్యాంప్ కార్యాలయం నందు 2వ విడత స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలుపొందిన కూసుమంచి మండలం రాజుపేట సర్పంచ్ బాణోత్ మహేష్, ఉప సర్పంచ్ సోలిపురం ప్రభాకర్ రెడ్డి, రాజుపేట బజార్ సర్పంచ్ భూక్యా శీరిష-రవి, ఉప సర్పంచ్ జవాజి మౌనిక-సీతారాములు, ఈశ్వరమాదారం సర్పంచ్ కొలిశెట్టి శ్రీనివాస్, ఉప సర్పంచ్ ఇరుగు మైసయ్య, వార్డు మెంబర్లను, అదేవిధంగా గుర్వాయిగూడెం సర్పంచ్ బాణోత్ భిక్షం నాయక్, ఉప సర్పంచ్ పందిరి సాయి, జుజ్జుల్ రావుపేట సర్పంచ్ దాట్ల సలీం, భగత్వీడు సర్పంచ్ భూక్యా వసంత్ లక్ష్మీ, ఉప సర్పంచ్ పాల్త్య రామ్మూర్తి, మంగల్ తండా సర్పంచ్ గుగులోత్ మాధవి-రామరావు, గైగోళ్ళపల్లి సర్పంచ్ బాధవత్ అనూష-సైదులు, జక్కేపల్లి సర్పంచ్ నలబోలు చంద్రారెడ్డి, ఉప సర్పంచ్ గరిడేపల్లి కోటయ్య, వార్డు మెంబర్లను, అదేవిధంగా నేలకొండపల్లి మండలంలో : నేలకొండపల్లి సర్పంచ్ శీలం వెంకటలక్ష్మీ, ముజ్జుగూడెం సర్పంచ్ బొడ్డు వసంత, ఉప సర్పంచ్ దండా రాణి, రాజేశ్వపురం సర్పంచ్ దండా రంగారావు, కొనాయిగూడెం సర్పంచ్ కోట సైదిరెడ్డి, ఉప సర్పంచ్ ఊళ్ళోజ్ హనుమంతరావు, శంకరగిరి తండా సర్పంచ్ దారవత్ సరోజిని-దీప్ల, ఉప సర్పంచ్ జర్పుల రమాదేవి, వార్డు మెంబర్లను సత్కరించి వారి విజయంలో అహర్నిశలు పనిచేసిన ఆయా మండలాల నాయకులు, కార్యకర్తలను, పార్టీ కుటుంబ సభ్యులను శాలువలతో సత్కరించి వారి విజయంలో అహర్నిశలు పనిచేసిన ఆయా మండలాల నాయకులు, కార్యకర్తలను, పార్టీ కుటుంబ సభ్యులను పాలేరు మాజీ ఎమ్మెల్యే కందాళ ఉపేందర్ రెడ్డి అభినందించారు.

# మూడవ విడత పంచాయతీ ఎన్నికలకు పకడ్బందీ ఏర్పాట్లు

**● జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి ● ఈ నెల 17న మూడవ విడత పంచాయతీ ఎన్నికలు ● మూడో విడతలో ఏడు మండలాల పరిధిలో 168 జిపిలకు, 1372 వార్డులకు పోలింగ్**



**ఖమ్మం ప్రతినిధి, డిసెంబర్ 15 (పిసిడబ్ల్యూ న్యూస్) :** జిల్లాలో ఈ నెల 17న నిర్వహించనున్న మూడవ విడత పంచాయతీ ఎన్నికలకు పకడ్బందీ ఏర్పాట్లు చేసినట్లు జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఏన్కూరు, కల్లూరు, పెనుబల్లి, సత్తుపల్లి, తల్లాడ, వేంసూర్, సింగరేణి మండలాల పరిధిలో ఉన్న 191 గ్రామ పంచాయతీలు, 1742 వార్డులకు మూడవ విడత గ్రామ పంచాయతీ ఎన్నికలు నిర్వహణకు గతంలో నోటిఫికేషన్ జారీ చేసి, నామినేషన్లు స్వీకరించామని అన్నారు. మూడవ విడతలో ఒక జిపి, 9 వార్డులకు నామినేషన్లు దాఖలు కాలేదని, 22 గ్రామ పంచాయతీలు, 361 వార్డులు ఏకగ్రీవంగా ఎన్నిక కావడం జరిగిందని కలెక్టర్ తెలిపారు. మిగిలిన 168 గ్రామ పంచాయతీ లకు మొత్తం 485 మంది, 1372 వార్డులకు మొత్తం 3369 మంది అభ్యర్థులు పోటీ పడుతున్నారని అన్నారు. 2091 బ్యాలెట్ బాక్సులు, 2092 పోలింగ్ అధికారులు, 2637 మంది ఓపిఓ లను సిద్ధం చేశామని అన్నారు. మూడవ విడతలో 31 లొకేషన్స్ లోని 318 క్రిటికల్ పోలింగ్ కేంద్రాలు ఉన్నాయని, అక్కడ సిసి కెమేరాలు, వెబ్ కాస్టింగ్ ఏర్పాటు చేసినట్లు కలెక్టర్ తెలిపారు. మూడవ విడత పంచాయతీ ఎన్నికలలో మొత్తం 2 లక్షల 44 వేల 283 మంది ఓటర్లు తమ ఓటు హక్కు వినియోగించుకొనున్నారని, ఇందులో లక్షా 18 వేల 900 మంది పురుష, లక్షా 25 వేల 380 మంది మహిళా, 3 గురు ఇతరులు ఉన్నారని కలెక్టర్ తెలిపారు. పోలింగ్ కు తగిన విధంగా అన్ని ఏర్పాట్లు చేశామని కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# తెలంగాణలో ఉపాధ్యాయ శిక్షణ ఫలితాలేమిటి..?

**సమగ్ర శిక్ష నిధులు ఎంత ఖర్చయ్యాయి..?**

**నిష్ఠా-దీక్షా ద్వారా రాష్ట్రంలో బోధనా సామర్థ్యం ఎంత మెరుగుపడింది..?**

**2020-21 నుంచి తెలంగాణకు సమగ్ర శిక్ష కింద ఎంత నిధులు విడుదలయ్యాయి..?**

**లోక్ సభలో ప్రశ్నించిన ఖమ్మం ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డి**

**లిఖితపూర్వక సమాధానం ఇచ్చిన కేంద్ర విద్యాశాఖ మంత్రి**

**ఖమ్మం ప్రతినిధి, డిసెంబర్ 15 (పిసిడబ్ల్యూ న్యూస్) :** తెలంగాణలో ఉపాధ్యాయుల శిక్షణ, డిజిటల్ బోధన ప్రభావం, అలాగే సమగ్ర శిక్ష అభియాన్ కింద రాష్ట్రానికి కేటాయిస్తున్న నిధుల వినియోగంపై ఖమ్మం లోక్‌సభ సభ్యులు రామసహాయం రఘురాం రెడ్డి లోక్ సభలో ప్రస్తావించారు. పార్లమెంట్ శీతాకాల సమావేశాల్లో రెండు కీలక ప్రశ్నలను లేవనెత్తారు. దీనికి కేంద్ర విద్యాశాఖ మంత్రి జయంత్ చౌదరి లిఖితపూర్వక సమాధానాలు ఇచ్చారు. **నిష్ఠా-దీక్షాతో ఉపాధ్యాయ శిక్షణ :** దేశవ్యాప్తంగా ఉపాధ్యాయుల బోధనా సామర్థ్యాన్ని పెంచేందుకు సమగ్ర శిక్ష అభియాన్ కింద నేషనల్ ఇనిషియేటివ్ ఫర్ స్కూల్ హెడ్స్, టీచర్స్ హోలీస్టిక్ అడ్వాన్స్మెంట్ (నిష్ఠ) జాతీయ ఉపాధ్యాయ శిక్షణ కార్యక్రమాన్ని అమలు చేస్తున్నామని కేంద్రమంత్రి తెలిపారు. ఈ శిక్షణను దీక్ష డిజిటల్ వేదిక ద్వారా 2020 అక్టోబర్ నుంచి అందిస్తున్నట్లు, బోధనలో ఐసీటీ వినియోగం, విద్యార్థి కేంద్రిత పద్ధతులు, స్వీయ మూల్యాంకనం, పాఠ్య ప్రణాళికలు, ఇంటరాక్టివ్ కంటెంట్ వంటి అంశాలపై ఈ శిక్షణ దృష్టి సారిస్తోందని పేర్కొన్నారు. ఇప్పటివరకు దేశవ్యాప్తంగా 63 లక్షలకుపైగా ఉపాధ్యాయులు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు నిష్ఠా శిక్షణ పొందినట్లు వెల్లడించారు. ప్రాథమిక దశతో పాటు మాధ్యమిక స్థాయి ఉపాధ్యాయులకు కూడా ఈ శిక్షణను విస్తరించామని, ఫౌండేషనల్ లిటరసీ-న్యూమరసీ, ప్రీ-ప్రైమరీ రంగాలకు ప్రత్యేకంగా కార్యక్రమాలు అమలు చేస్తున్నామని తెలిపారు. **తెలంగాణకు సమగ్ర శిక్ష నిధులు :** సమగ్ర శిక్ష అభియాన్ కింద 2020-21 నుంచి 2024-25 ఆర్థిక సంవత్సరాల వరకూ తెలంగాణకు కేంద్ర ప్రభుత్వం గణనీయమైన నిధులు విడుదల చేసినట్లు మంత్రి తెలిపారు. 2020-21లో కేంద్ర వాటా రూ.348.07 కోట్లు - మొత్తం వ్యయం రూ.1061.93 కోట్లు, 2024-25లో కేంద్ర వాటా రూ.988.79 కోట్లు - మొత్తం వ్యయం రూ.1691.41 కోట్లుగా ఉన్నట్లు పేర్కొన్నారు. ఈ ఐదు సంవత్సరాల్లో తెలంగాణకు కేంద్రం విడుదల చేసిన మొత్తం నిధులు సుమారు రూ.3953 కోట్లు, రాష్ట్ర వాటాతో కలిపి రూ.7,100 కోట్లకుపైగా విద్యా రంగంలో ఖర్చు చేసినట్లు వెల్లడించారు. **నిధుల విడుదల-పర్యవేక్షణ ఎలా..?** సమగ్ర శిక్ష కింద నిధుల విడుదల రాష్ట్రాల వ్యయ వేగం, రాష్ట్ర వాటా జమ, ఆడిట్ నివేదికలు, వినియోగ ధ్రువీకరణ పత్రాల ఆధారంగా జరుగుతుందని తెలిపారు. 'ప్రబంధ్' అనే ఆన్‌లైన్ మానిటరింగ్ వ్యవస్థను అమలు చేస్తున్నామని, రాష్ట్రాలతో తరచూ సమీక్ష సమావేశాలు నిర్వహిస్తూ పథకం సజావుగా అమలయ్యేలా చర్యలు తీసుకుంటున్నామని వివరించించారు. తెలంగాణలో విద్యా వ్యవస్థ బలోపేతం, ఉపాధ్యాయుల నైపుణ్యాభివృద్ధి, నిధుల సమర్థ వినియో గమే లక్ష్యంగా కేంద్ర-రాష్ట్ర సమన్వయంతో సమగ్ర శిక్ష పథకాన్ని ముందుకు తీసుకెళ్తున్నామని కేంద్ర విద్యాశాఖ మంత్రి స్పష్టం చేశారు.



# వీడు మామూలోడు కాదు?





**దొంగతనాల్లో ఆరితేరిన కేటుగాడు.**

**10 నిమిషాల్లో మూడు సెల్ ఫోన్ కొట్టిన విజయవాడ కుర్రోడు?.**

**దొంగలకు అడ్డాగా మారిన తోరూర్ బస్టాండ్**

**పోలీస్ స్టేషన్ తీసుకు వెళుతున్న కానిస్టేబుల్**

**తొర్రూరు ప్రతినిధి, డిసెంబర్ 15(పిసిడబ్ల్యూ న్యూస్):** ఆరి తేరిన కరుడుగట్టిన దొంగలు అయితేనే దొంగతనాలు చేస్తారని నానుడి ఒకనాడు ఉండేది.తరాలు మారినా తలరాతలు మారవా అన్నట్లుగా వారికి దీటుగా మేమున్నాం అంటున్నారు విజయవాడ కుర్రోళ్ళు?.వీడొక పిల్లోడు వాడు చేసే పని యమ దేంజర్?. పది నిమిషాలలో మూడు సెల్ ఫోన్లు కొట్టేశారంటే వీడి ట్రైనింగ్ ఎంత గొప్పగా ఉందో ఆలోచన చేయండి.మహబూబాబాద్ జిల్లా తొర్రూరు టీజీఎస్ ఆర్టీసీ బస్టాండ్ దొంగలకు అడ్డాగా మారింది అనటానికి ఇలాంటి నిదర్శనాలు ఎన్నో?. కనిపిస్తే చాలు కనురెప్పలతో కొట్టేస్తా అన్నట్లుగా ఉంది వీడి పనితనం. వివరాలలోనికి వెళితే తొర్రూరు టీ జి ఎస్ ఆర్ టి సి బస్టాండు బయటి ప్రాంతంలో కొందరికి ఉదయం 5.30 కనిపించిన ఈ పిల్లోడు 9:30 ఆర్టీసీ బస్టాండ్ ఆవరణలోకి చేరుకొని కనురెప్ప పాటులో పది నిమిషాల్లోనే మూడు సెల్ ఫోన్లు దొంగతనం చేశాడు?. రెండు సెల్ ఫోన్లు దొంగతనానికి గురైన బాధితులు తొర్రూరు పట్టణానికి పరిసర ప్రాంత వాసులే. మూడవ సెల్ ఫోన్ కొట్టేసే సమయంలో సదరు వ్యక్తి జేబుకు ఏదో తగిలినట్లుగా అనిపించి పక్కకు తిరిగి చూడగా సెల్ ఫోన్ దొంగతనం చేసి వెళ్తున్నట్టు అనిపించాడని అనుమానం వచ్చి చూస్తే అతడి సెల్ ఫోన్ తో పాటు మరో రెండు సెల్ ఫోన్లు దొరకటంతో హైదరాబాద్ కు చెందిన బాధితుడు పిల్లవాడితో కంట్రోల్ రూమ్ లో ఫిర్యాదు చేశాడు. వాడి వద్ద వివరాలు సేకరించగా ఆదివారం రాత్రి విజయవాడ నుండి బస్సు ద్వారా తన తల్లితో కలిసి తొర్రూర్ చేరుకున్నామని అన్నాడు.తను చదువు మానేశానని తన తల్లి బట్టలు అమ్ముకునేందుకు వచ్చిందని పేర్కొన్నాడు. బస్టాండ్లో ఆర్టీసీ వారు తెలిపిన వివరాల ప్రకారం గతంలో జరిగిన దొంగతనాల్లో ఈ పిల్లోడు కూడా ఉన్నాడని వారు తెలిపారు?. విషయాన్ని వెంటనే తొర్రూర్ పోలీస్ స్టేషన్ ఎస్సై ఉపేందర్ కు స్టేషన్ మేనేజర్ మల్లికార్జున్, విషయాన్ని వివరించగా కానిస్టేబుల్ వచ్చి పిల్లవాడిని పోలీస్ స్టేషన్కు తీసుకువెళ్లారు. ప్రయాణికులను కూడా కొంత అజాగ్రత్తగా ఉన్నదని వారి విలువైన వస్తువులను జాగ్రత్తపరచుకుంటే దొంగతనాలు దగ్గు ముఖం పడతాయని ఆర్టీసీ అధికారులు పేర్కొన్నారు. ప్రయాణికులు, వార్తా పత్రికల వారు కూడా ఆర్టీసీ అధికారులు ఏం చేస్తున్నారని ప్రశ్నించగా వివరణ ఇచ్చిన ఆర్టీసీ అధికారులు దొంగతనాలు జరగకుండా సీసీ కెమెరాలు ఏర్పాటు చేశామని విలువైన వస్తువులు పోగొట్టుకున్న బాధితులు ఎవరైనా సరే పోలీస్ స్టేషన్ కు వెళ్లి ఫిర్యాదు చేస్తేనే తప్ప ఆర్టీసీ అధికారులు ఏమి చేయలేరని సమాధానం ఇచ్చారు.



# ప్రజలకు మెరుగైన సేవలే ఆర్టీసీ బాధ్యత

**- తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ (టీజీఎస్ఆర్టీసీ) వైస్ చైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్, వై. నాగిరెడ్డి**

**- బస్ స్టేషన్ ప్రాంగణంలో శుభ్రత, భద్రత పటిష్ట చర్యలు**



**ఖమ్మం ప్రతినిధి, డిసెంబర్ 15 (పిసిడబ్ల్యూ న్యూస్) :** ప్రజలకు మెరుగైన సేవలు అందించటమే ఆర్టీసీ ప్రధాన బాధ్యత అని తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ వైస్ చైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్ వై. నాగిరెడ్డి అన్నారు. సోమవారం ఖమ్మం జిల్లా పర్యటనలో భాగంగా ఖమ్మం నూతన బస్ స్టేషన్ను సందర్శించారు. సందర్భంగా బస్ స్టేషన్ పరిసరాలను పూర్తిగా పరిశీలించి, ప్రయాణికులకు అందిస్తున్న సౌకర్యాలు, సేవలపై సమగ్ర సమాచారం తీసుకున్నారు. విమానాశ్రయం తరహాలో ప్రయాణికు లకు మెరుగైన అనుభవం కల్పించే దిశగా బస్ స్టేషన్లో ఉన్న టికెట్ కౌంటర్లు, ప్లాట్ ఫారమ్లు, విశ్రాంతి గదులు, తాగునీటి సౌకర్యాలు, పరిశుభ్రమైన క్యాంటీన్ పరిసరాలు, ప్రయాణికులకు అందుబాటు ధరలలో వస్తువులను అమ్మడం, పార్కింగ్ ఏర్పాట్లు తదితర అంశాలను పరిశీలించారు. బస్ స్టేషన్ ప్రాంగణంలో శుభ్రత, భద్రత, ప్రయాణికుల రద్దీ నిర్వహణ, బస్సుల టైమ్ మేనేజ్మెంట్పై డిపో అధికారులతో చర్చించారు. ప్రయాణికులతో టీజిఎస్ఆర్టీసీ వీసీ అండ్ ఎండి నేరుగా మాట్లాడారు. బస్సుల సమయపాలన, సీటింగ్ సౌకర్యం, సక్రమమైన సమాచారం అందుబాటు వంటి అంశాలపై వారి అభిప్రాయాలు, సూచనలు తెలుసుకున్నారు. రోడ్ సౌకర్యాలు ఉన్నప్పటికీ, బస్ సౌకర్యం లేని గ్రామాల వివరాలతో సమగ్ర నివేదిక తయారు చేయాల్సిందిగా అధికారులకు ఆదేశాలు ఇచ్చారు. ఈ సందర్భంగా మీడియా ప్రతినిధులతో మాట్లాడుతూ.. ఖమ్మం జిల్లా ప్రజలకు మెరుగైన పబ్లిక్ ట్రాన్స్పోర్ట్ సేవలు అందించడం టీఎస్ఆర్టీసీ ప్రధాన బాధ్యత అని పేర్కొన్నారు. అలాగే, పండుగ కాలం, పరీక్షల సీజన్, వ్యవసాయ సీజన్ వంటి ప్రత్యేక సందర్భాలలో అదనపు బస్సులు నడపడం, ప్రయాణీకుల డిమాండ్ ను బట్టి, పుణ్య క్షేత్రాలకు తగినన్ని బస్సులను ఆపరేట్ చేయడం ద్వారా అదనపు ఆదాయం సమకూర్చుకో వడానికి అవసరమైన ప్రణాళికలను సిద్ధం చేసుకోవాల్సిందిగా అధికారులకు దిశా నిర్దేశం చేశారు. టీ.జి.ఎస్.ఆర్టీసీ ప్రాంతీయ మేనేజర్ సరిరాం, డిప్యూటీ రీజనల్ మేనేజర్ వి. మల్లయ్య, స్థానిక డిపో మేనేజర్ ఎం. శివప్రసాద్, విజిలెన్స్ అండ్ సెక్యూరిటీ ఆఫీసర్ ఎం. రవీందర్, అకౌంట్స్ ఆఫీసర్, వి. జ్యోత్స్న, పర్సనల్ ఆఫీసర్ పి.సంపత్, సూపర్వైజర్లు, డిపో సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# రిజిస్టర్ కార్యాలయాల నిర్మాణం తక్షణమే చేపట్టాలి



**కడప డిసెంబర్ 15 (పిసిడబ్ల్యూ న్యూస్) :** జిల్లా రిజిస్టర్ కార్యాలయాన్ని, అర్బన్, రూరల్ సబ్ రిజిస్టర్ కార్యాలయాలను తక్షణమే నిర్మానం చేయాలని జిల్లా రిజిస్టర్ కార్యాలయాల నిర్మాణ సాధన సమితి జిల్లా కన్వీనర్ గుంటి వేణుగోపాల్ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం స్థానిక పాత రిమ్స్ లోని రిజిస్టర్ కార్యాలయాల సముదాయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 160 సంవత్సరాల క్రితం నిర్మించిన పాత రిజిస్టర్ కార్యాలయాన్ని రెవిన్యూ ఉద్యోగుల సంక్షేమానికి, పెట్రోల్ బంకు కు ఇవ్వడం జరిగిందన్నారు. 2002లో కడపలో వచ్చిన వరదల కారణంగా జిల్లా రిజిస్టర్ కార్యాలయాన్ని పడగొట్టి నూతన భవనాన్ని నిర్మిస్తామని చెప్పి నిర్మాణం చేయకుండా కాలయాపన చేశారన్నారు. 2007వ సంవత్సరంలో రూరల్ సబ్ రిజిస్టర్ కార్యాలయాన్ని బాలాజీ నగర్ లో ఉన్న ప్రైవేటు భవనంలో ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. 2012వ సంవత్సరంలో అర్బన్ సబ్ రిజిస్టర్ కార్యాలయాన్ని జిల్లా రిజిస్టర్ కార్యాలయాన్ని పాత రిమ్స్ లో ఉన్న భవనాలలోనికి మార్చడం జరిగిందన్నారు. పాత రిమ్స్ లోని జిల్లా రిజిస్టర్ సబ్ రిజిస్టర్ ఆఫీసు భవనాలు పాడు పడ్డాయని పాతరిమ్స్ లో ఉన్న రిజిస్టర్ కార్యాలయాలు పట్టణానికి సుదూర ప్రాంతానికి మార్చడం జరిగిందన్నారు. దీనివలన ప్రజలు చాలా అసౌకర్యానికి గుర వుతున్నారని అన్నారు. లక్షలాది రూపాయలు వెచ్చించి రిజిస్ట్రేషన్ చేసుకోవడానికి వచ్చిన రిజిస్టర్ కార్యాలయాలకు వచ్చిన కక్షిదారులకు సరైన సదుపాయాలు లేక వాష్ రూమ్ లేక కూర్చోవడానికి స్థలాలు లేక మహిళలకు ప్రత్యేక సదుపాయాలు లేక చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. ప్రజలు ప్రత్యక్ష ఆందోళనకు దిగి రిజిస్టర్ కార్యాలయాలకు పాతరిమ్స్ లో స్థలం కేటాయించాలని ఆందోళనలు చేసిన ఫలితంగా పాత రిమ్స్ నందు15 సెంట్లు స్థలం కేటాయించడం జరిగిందని, అందులో నిర్మాణాలు చేపట్టలేదని తక్షణం నిర్మాణాలు చేపట్టకపోవడం చాలా దుర్మార్గం అన్నారు. జిల్లా రిజిస్టర్ కార్యాలయాన్ని, అర్బన్, రూరల్ సబ్ రిజిస్టర్ కార్యాలయాలను తక్షణం నిర్మించకపోతే ఈ పరిధిలో ఉన్న ప్రజానీకంతో పెద్ద ఎత్తున ఆందోళన చేపడుతామని ఆయన హెచ్చరించారు. ఈ సమావేశంలో యు సంజీవ రాయుడు, కే ఓబులేసు, రామకృష్ణారెడ్డి, లోకనాథం, సుబ్బరాయుడు, మహేష్ పాల్గొన్నారు.

# మహనీయుల త్యాగాలు మనకు ఆదర్శం



**కర్నూలు డిసెంబర్ 15 (పిసిడబ్ల్యూ న్యూస్) :** రాష్ట్ర ఐక్యత కోసం త్యాగం ఒకరు, దేశ ఐక్యత కోసం మరొకరు కృషి చేసిన మహనీయుల త్యాగాలే మనకు ఆదర్శమని సిటి కాంగ్రెస్ అధ్యక్షులు షేక్ జిలాని భాష వారి సేవలను కొనియాడారు. సోమవారం జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో జరిగిన అమరజీవి పొట్టి శ్రీరాములు గారి 73 వ వర్ధంతి మరియు సర్దార్ వల్లభాయ్ పటేల్ గారి 75 వ వర్ధంతి కార్యక్రమాల సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యకర్తల సమావేశంలో జిలానీ భాష మాట్లాడుతూ శ్రీ పొట్టి శ్రీరాములు గారు ఆంధ్ర రాష్ట్ర సాధన కోసం 58 రోజులు ఆమరణ నిరాహార దీక్ష చేసి ప్రాణాలు అర్పించి అమరజీవి యైన మహాపురుషుడు శ్రీ పొట్టి శ్రీరాములు గారని వారి సేవలను కొనియాడారు. అనంతరం మాజీ ఎమ్మెల్సీ, ఏఐసీసీ సభ్యులు ఎం సుధాకర్ బాబు మాట్లాడుతూ భారతదేశ ఉక్కు మనిషి సర్దార్ వల్లభాయ్ పటేల్ గారు స్వాతంత్ర్య సమరయోధుడిగా నెహ్రూ మంత్రివర్గంలో హోం శాఖా మంత్రిగా ఉప ప్రధానిగా పదవులు నిర్వహించారని స్వాతంత్ర్యా నంతరం భారతదేశంలో విలీనం కావడానికి నిరాకరించిన హైదరాబాదు, జునాగఢ్ లాంటి సంస్థానాధీశులను సైనిక చర్యతో మట్టికరిపించి దేశంలో విలీనం చేసిన ఘనత వల్లభాయ్ పటేల్ గారికి దక్కుతుందని కనుక ఇలాంటి మహనీయులను ప్రతి కార్యకర్త ఆదర్శంగా తీసుకోవాలని ప్రసంగించారు. ముందుగా పార్టీ కార్యాలయంలో అమరజీవి పొట్టి శ్రీరాములు గారి మరియు సర్దార్ వల్లభాయ్ పటేల్ గారి చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో సిటీ కాంగ్రెస్ అధ్యక్షులు షేక్ జిలాని భాష, మాజీ ఎమ్మెల్సీ ఎం సుధాకర్ బాబు, కోడుమూరు కో ఆర్డినేటర్ అనంత రత్నం మాదిగ, ఐ ఎన్ టి యు సి జిల్లా అధ్యక్షులు బి బతుకన్న, ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షులు యన్ సి బజారన్న, ఓబిసి జిల్లా చైర్మన్ డివి సాంబశివుడు, మైనార్టీ సెల్ జిల్లా చైర్మన్ షేక్ ఖాజా హుస్సేన్ కాంగ్రెస్ నాయకులు జి వెంకటస్వామి, రియాజుద్దీన్, డబ్ల్యు సత్య రాజు, షేక్ మాలిక్ భాష, కేశవ రెడ్డి, హుస్సేన్ బాషా, లోకరామయ్య, దస్తగిరి మొదలగువారు పాల్గొన్నారు.

# గర్భిణీ స్త్రీలు, బాలింతలు, చిన్న పిల్లల ఆరోగ్య సంరక్షణపై ప్రత్యేక దృష్టి పెట్టాలి

**అంగన్వాడి టీచర్లకు సెల్ ఫోన్ల పంపిణి జిల్లా కలెక్టరు డాక్టర్ ఏ.సిరి.**



**కర్నూలు 15 (పిసిడబ్ల్యూ న్యూస్) :** అంగన్వాడీ కేంద్రాల ద్వారా గర్భిణీ స్త్రీలు, బాలింతలు, చిన్న పిల్లల ఆరోగ్య సంరక్షణ పై ప్రత్యేక దృష్టి పెట్టాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ ఏ.సిరి అంగన్వాడీ టీచర్లను ఆదేశించారు.సోమవారం కలెక్టరేట్ లోని తన ఛాంబర్ లో అంగన్వాడీ టీచర్లకు, సూపర్వైజర్లకు జిల్లా కలెక్టర్ ప్రభుత్వం అందించిన శ్యాంసంగ్ 5జి సెల్ ఫోన్ లను పంపిణీ చేశారు.జిల్లా లో ఉన్న అంగన్వాడీ టీచర్ లు 1886 మందికి, సూపర్వైజర్ లు 73 మందికి, బ్లాక్ లెవెల్ లో 9 మంది కోఆర్డినేటర్ లకు కలెక్టర్ శాంసంగ్ 5జి సెల్ ఫోన్ లను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.గర్భిణీ స్త్రీలు, బాలింతలు, చిన్న పిల్లల పోషణ, ఆరోగ్యం మెరుగుపడే విధంగా పనిచేయాలని సూచించారు. అంగన్వాడీ కేంద్రాల్లో స్థలం ఉన్న చోట కిచెన్ గార్డెన్ తయారు చేసి, ఆకు కూరలు పండించి, పిల్లలకు ఇచ్చే భోజనం తయారుచేయాలని కలెక్టర్ సూచించారు. అంగన్వాడీలు పరిశుభ్రంగా ఉంచాలన్నారు. తీవ్రమైన పోషకాహార లోపం, మితమైన పోషకాహార లోపం గల పిల్లలను ఏవిధంగా గుర్తిస్తారు? వారి ఆరోగ్యం కొరకు ఏం చర్యలు తీసుకుంటున్నారు అని ప్రశ్నించారు.పిల్లలకు మెనూ ప్రకారం పోషకాహారాన్ని అందించాలన్నారు.. పిల్లలు పరిశుభ్రం గా ఉండాలని, వారి ఆరోగ్యం పైన ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు.ఎత్తులు , బరువులను పరిశీలించి, సక్రమంగా నమోదు చేయాలని ఆదేశించారు. ఐసిడిఎస్ పిడి విజయ మాట్లాడుతూ. జిల్లాలో 1978 మందికి శాంసంగ్ 5జి ఫోన్ లను ప్రభుత్వం అందించిందని, ఫోన్ లలో ఉన్న యాప్ లపై, ప్రతిరోజు వారు చేయవలసిన కార్యకలాపాలపై కూడా పూర్తి అవగాహన కల్పించడం జరిగిందని జిల్లా కలెక్టర్ కు వివరించారు.ఈ కార్యక్రమంలో ఐ.సి.డి.ఎస్ పి.డి. విజయ, సి.డి.పి.ఓ. అనురాధ , రాజేశ్వరి , సూపర్వైజర్ అనూష , కో ఆర్డినేటర్ బాలు , అంగన్వాడి టీచర్ లు పాల్గొన్నారు.

# ఫిర్యాదులపై విచారణ జరిపి చట్టపరంగా న్యాయం చేస్తాం

**• ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెస్సల్ సిస్టం) కార్యక్రమానికి 108 ఫిర్యాదులు.**

**కర్నూలు డిసెంబర్ 15 (పిసిడబ్ల్యూ న్యూస్) :** ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక ద్వారా స్వీకరించిన ఫిర్యాదుల పై త్వరితగతిన స్పందించి, పరిష్కరించాలని పోలీసు అధికారులను జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఆదేశించారు. సోమవారం కర్నూల్ కొత్తపేటలో ఉన్న ఎస్పీ క్యాంపు కార్యాలయంలో కర్నూలు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమం నిర్వహించారు.జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమం కు వచ్చిన ప్రజల సమస్యల వినతులను స్వీకరించి ఫిర్యాది దారులతో జిల్లా ఎస్పీ గారు మాట్లాడి వారి యొక్క సమస్యలను అడిగి తెలుసుకున్నారు.ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమానికి ఈ రోజు మొత్తం 108 ఫిర్యాదులు వచ్చాయి.ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమానికి వచ్చిన ఫిర్యాదులన్నింటి పై చట్ట ప్రకారం విచారణ జరిపి, బాధితులకు న్యాయం చేస్తామని, సమస్యలను త్వరితగతిన పరిష్కరిస్తామని ఈ సంధర్భంగా కర్నూలు జిల్లా ఎస్పీ శ్రీ విక్రాంత్ పాటిల్ ఐపియస్ గారు హామీ ఇచ్చారు.ఈ ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమంలో సిఐలు శివశంకర్, రామకృష్ణ, విజయలక్ష్మి లు పాల్గొన్నారు.

